Damage Book

UNIVERSAL
LIBRARY

OU_204562

UNIVERSAL
LIBRARY

శ్రీ శ్రీ శ్రీ
శ్రీ విక్రమ దేవ వర్మమహారాజు
గారు

శ్రీ త్రిపురాన
వేంకట సూర్యప్రసాద రావు
దొరగారు

మొయిలు రాయబారము

(ఏకపాత్ర నాటిక)

శ్రీ కాళిదాసుని మేఘసందేశమునకు
స్వతంత్ర దేశీయ గేయానువాదము.

ఇది

శ్రీ జయపురాధీశులు, "సాహిత్యసమ్రా" డ్బిరుదాంకితులు,

అగు

శ్రీశ్రీశ్రీశ్రీ విక్రమదేవవర్మ మహారాజుగారి

పెంపుడు బిడ్డ

శ్రీ దంతహుండా మాల్కుదారులు, "ఆంధ్రకాళిదాస"

"కవిభూషణ" బిరుదాంకితులు, శ్రీ జయపుర సంస్థాన

గౌరవాస్థాన కవులు,

అగు

శ్రీ త్రిపురాన వేంకటసూర్యప్రసాదరాయకవిగారి

కన్నబిడ్డ

సర్వ స్వామ్యములు గ్రంథకర్తవి

మొదటి కూర్పు
2100 ప్రతులు
1940

చెన్నపురి :
వావిళ్ల ముద్రాలయమున
ముద్రితము.

వెల. రూ. 1-0-0

ఆశయము

దేశ కాల విభేదము లేక యన్ని జాతులలోని యన్ని తరములలోని రసికుల నాకర్షించి విశ్వజనీనము లైన మహాకావ్యములలోఁ గాళిదాసుని మేఘసందేశ మొకటి. ఆ గ్రంథ రాజమునకుఁ బ్రాక్పశ్చిమ దేశ భాష లనేకములలో ననేకానువాదములు పుట్టినవి. ఒక్క యీ శతాబ్దిలోనే మన యాంధ్రమునఁ గూడ దాని కెన్నో ప్రతిబింబములు వెలసినవి. శ్రీ త్రిపురాన వేంకట సూర్యప్రసాదరావు గారి యీ **"మొయిలు రాయబారము"** వానిలో నొక్కటి యయ్యు గుణ విశేషముచే గణ్యమై "కట్టు దప్పని స్వాతంత్ర్య గరిమఁ" జూపుచున్నది.

కవి కుల సార్వభౌముఁడు తన రచనను శ్లోక మయమైన శ్రవ్య కావ్యముగానే యుద్దేశించెను. ఇఁక నీ తెలుఁగు బిడ్డ యో "పద్దెమ్ములోఁ బాట పాటలోఁ బద్దెమ్ము గూడి రా హాయి గాఁ బాడ నేర్చు. గానాభినయ నాట్య కవితాకళలఁ గూర్చి యరుదార నాటకాలాడ నేర్చు." అను కర్త చూపిన స్వాతంత్ర్య గరిమ, తల్లి యెఱుఁగని యీ విద్దెలు కూఁతునకు నేర్పుట యందే

కలదు. అట్లయ్యు నీ పుత్త్రిక విశృంఖల విహార మొనర్చు గడుసరి కాదు. మఱి, కట్టు దప్పకుండఁ దల్లి యడుగు జాడల నడచు వినీతి సంపన్న.

కవిగారు, కృతి రచనలోఁ జూపిన క్రొత్తఁదనమునే, కృతి ప్రదానమునను జూపి, "మేఘమునకుఁ దాను గూర్చిన యపూర్వంపు మెఱుఁగు" నకు నిం కొక వన్నె పెట్టిరి. అనేకాంధ్ర కావ్యములకు భర్త లైన శ్రీ విక్రమ దేవ వర్మ మహారాజు గారు, ఈ కృతి కన్యకను ముద్దుతో దత్త పుత్త్రిక గా స్వీకరించి, భక్తితో శ్రీ రామ చంద్రునకు ధర్మ పత్ని గా సమర్పించిరి. అహో! ఎంత సుకృత మిది. తొల్లి సీతా కళ్యాణ వేళ జనక రాజర్షి కి లభించిన యశః పుణ్యము లే విజ్ఞాన జనకు లైన మా మహారాజు గారికి లభించినవి.

ఈ విధముగా సర్వ విధ మాత్న త్వముచే నొప్పారు నీ **"మొయిలు రాయబారము"** "ఆంధ్ర భాషా విభూష యై యలరుఁ గాక!"

ఆంధ్ర విశ్వ కళా పరిషత్తు
11-9-1940

కట్టమంచి రామలింగా రెడ్డి

మొయిలు మెఱుఁగులు.

శ్రీ త్రిపురాన వేంకట సూర్య ప్రసాదరావు దొర గారు నాకు నచ్చిన నెచ్చెలి. ఈ చెలికారమునకుఁ గారణము వారి సరస కవితా చాతురి యే. కాళిదాస భవభూతుల ఘన కృతులను వారు తీరుతియ్యములు వెలయనింతకు ముందే తెలిఁగించిరి. అపూర్వ సౌందర్యము మెఱయఁగా సంస్కృత కృతుల నాంధ్రీకరించుట యందు వారం దె వేసిన చేయి. ఈనడుమఁ గడుఁ గ్రొత్త తీరున వారు 'మొయిలు రాయబార' మను పేరఁ జేసిన మేఘ సందేశపుఁ దెలుఁగు సేఁతను వారిముఖమున నే విని తనిసితిని. అది కాళిదాసుని 'మేఘము' నకు మెఱుఁగులు వెట్టు నదిగా నున్న ది. ఆసంస్కృత కాళిదాసు సందేశమును, ఈయాంధ్ర కాళిదాసు రాయబారమును బురస్కరించుకొని కవి సౌహార్దానురోధమున నుభయ కవితా ప్రశస్తుల నించుక యుగ్గడింపఁ గడఁగుచున్నాఁడను.

కాళిదాసు.

కవి కుల గురు వగు కాళిదాసుని కృతులు రఘువంశ కుమార సంభవ మేఘ సందేశము లని కావ్య త్రయ

మును, శాకుంతల, మాళవికాగ్నిమిత్రీయ, విక్రమోర్వశీయము లని నాటక త్రయమును, ఋతుసంహార మని ఋతువర్ణ నాత్మక మగు లఘు కావ్యమును ప్రసిద్ధము లై ముద్రితములు నై యున్నవి. కుంతలేశ్వర దౌత్య మని యొక కృతి (కావ్యమో నాటకమో) కాళిదాసునిదిగా భోజుఁడు తన శృంగార ప్రకాశమునఁ బేర్కొని దాన నుండి యొక శ్లోకము నుదాహరించెను.[1] విక్రమార్కుఁడు కుంతలేశ్వరుని కడకుఁ గాళిదాసు నెందుకో రాయబారినిగాఁ బంపుట యందలి కథ యఁట! ఈ గ్రంథము నౌచిత్య విచార చర్చలో క్షేమేంద్రుఁడు నుదాహరించినాఁడు.[2] కాని యది కాళిదాసుని కృత్యంతరముగా

---

1 శ్రీ మానవల్లి రామకృష్ణ కవిగారు కుందమాలా నాటక పీఠికలో పై విషయము వివరించిరి. కుంతలేశ్వర దౌత్య శ్లోక మిది:—

శ్లో. అసకలహసితత్వాత్ క్షాళితా నీవ కాన్త్యా
ముకుళిత నయనత్వాత్ వ్యక్త కర్ణోత్పలాని,
పిబతి మధు సుగంధీ న్యాననాని ప్రియాణాం
త్వయి వినిహిత భారః కుంతలానా మధీశః.

9 వ ప్రకాశము.

2 అధికరణౌచిత్యం యథా కుంతలేశ్వర దౌత్యే కాళిదాసస్య:—

'ఇహ నివసతి మేరుః శేఖరః క్ష్మాధరాణా

గణింపవలసినదే యగును. 'చిద్గగనచంద్రిక' యని దేవీ స్తోత్రాత్మకము కాళిదాసీయముగాఁ గానవచ్చుచున్నది.[1] ప్రాచీనులు దానిఁ బేర్కొని రఁట. ఇంకను శ్యామలా దండకాదు లేవేవో కాళిదాసకృతులుగా వ్యవహృతము లగుచున్నవి కొన్ని యున్నవి గాని యవి యాతని కృతులే యని విశ్వసించుటకుఁ దగ్గ యాధారములు గానరావు.

కాళిదాసు క్రీ. పూ. ప్రథమ శతాబ్ది వాఁడని కొందఱు, క్రీ. త. నాల్గవ శతాబ్ది వాఁడని కొందఱు నందురు. దిఙ్నాగాచార్య ప్రశంస మేఘసందేశమునఁ గలదనియు, నా దిఙ్నాగుఁడు క్రీ. త. తృతీయ శతాబ్ది తుదివాఁడనియుఁ, గాన కాళిదాసు క్రీ. త. నాల్గవ శతాబ్దివాఁడు గాఁ దగు నని చతుర్థ శతాబ్దీవాదులు తలఁచుచున్నారు. దిఙ్నాగుని కాలము సుస్పష్టము గా లే దనియు నాతఁడు ప్రథమ శతాబ్ది వాఁడని కూడఁ దలఁపఁ దగిన

మిహ వినిహిత భారాః సాగరాః సప్త చాన్యే
ఇద మహి పతి భోగ స్తంభ విభ్రాజమానం
ధరణి తల మిహైవ స్థాన మస్మ ద్విధానామ్.

1 ఇది ప్రాచ్య లిఖిత పుస్తక శాలలో నున్నది.

వాఁ డనియుఁ, గాళిదాసు విక్రమార్కుని సభ లోని వాఁ డను ప్రఖ్యాతి చిరంతన మనియుఁ, గాన యాతఁడు క్రీ. పూ. ప్రథమ శతాబ్ది వాఁ డనుట యుక్త మని ప్రథమ శతాబ్ది వాదులు తలంచుచున్నారు. ప్రథమ శతాబ్ది వాద మే సముచిత మని నా యభిప్రాయము.

విక్రమార్కుఁ డుజ్జయిని రాజధానిగా రాజ్య మేలెను గావునను, మేఘసందేశమున 'వక్రగి పంథా య దపి భవత' ఇత్యాది శ్లోకమున యక్షుఁడు చుట్టుత్రోవ యయినను మేఘు నుజ్జయినికిఁ బొమ్మని చెప్పి యధిక ముగా నుజ్జయినీ వర్ణనము పది పండ్రెండు శ్లోకములలోఁ జేయుటచేతను గాళిదాసుఁ డుజ్జయినీ వాస్తవ్యుఁ డని పలువురు తలఁచుచున్నారు. ఇది సంగతము గా వచ్చును. కాని యీ క్రింది సాధనములఁ బట్టి యాతఁడు గోదావరీ తీరము వాఁ డనియు గుర్తింప నగుచున్నాఁడు. కాళిదాసు వైదర్భ రీతికిఁ బ్రవర్తకుఁ డని యాలంకారికు లనిరి

శ్లో. సిక్తా మధు ద్రవే ణేవ యస్య నిర్వివశా గిరః
తే నేదం వర్త్మ వైదర్భం కాళిదాసేన శోధితమ్.

దండి—అవంతి సుందరీ కథ.

సరస్వ తీవ కార్ణాటీ విజయాంకా జయత్యసౌ
యా వైదర్భ గిరాం వాసః కాళిదాసా దనంతరమ్.

వైదర్భి గౌడీత్యాది రీతులు తొలుతఁ దత్తద్దేశ వాస్తవ్యు లగు కవుల రచనముల ననుసరించి యేర్పడిన వయి యుండు ననుట సంగతము. వైదర్భీరీతికిఁ గాళిదాసు జనకుఁ డగుటచే నాతఁడు తద్దేశ జనితుఁ డగు ననుట సముచిత మగును. విదర్భదేశ మిప్పుడు నైజాం రాష్ట్రమున 'బెదర్' అను పేర నున్నది. అది గోదావరీ ప్రాంత దేశమే. మఱియు "సేతుబంధ కారుఁడు ప్రవర సేనుఁడు కుంతల దేశాధీశ్వరుఁ డగుటచేతను, విక్రమార్కుఁడు కాళిదాసుని రాయబారిని గాఁ బంపినది ప్రవరసేనాదు లగు వాకాటక రాజుల దగ్గఱ కయి యుండఁ దగుటచేతను, నా కుంతల దేశము సరిగా నేఁటి నైజాం రాష్ట్రిమే యగుటచేతను, ఉద్యోగ వశమున నుజ్జయినిలో విక్రమార్కు నొద్ద నున్న కాళిదాసు స్వదేశ మగు కుంతల దేశమునకు రాయబారిగాఁ బోవుట సంగత మగుటచేతను, మఱియు మేఘ సందేశమున యక్షుఁడు ప్రవసించిన ప్రదేశము 'రామగిరి' యని యుండుటచేతను, రామగిరి గోదావరీ తీరమున భద్రాద్రి ప్రాంతమున నున్నదే యని దేశ చరిత్రజ్ఞులు ప్రాజ్ఞులు పలువురు ప్రఖ్యాతపఱుచుటచేతను, యక్షునికి రామగిరి

ప్రవాస కల్పనము కాళిదాసు తనకుఁ బరిచిత దేశ మగుటఁ బట్టి కావించినది కాఁదగి యుండుటచేతను, య దూపదేశ మునఁ గాళిదాసు తన విప్రయోగ వ్యథనే వర్ణించుకొనె నని పలువురు ప్రాజ్ఞులు భావించుచుండుట విశ్వాస్య మనఁ దగి యుండుటచేతను, నాతఁడు విదర్భ దేశ జనితుఁ డని తలంచుట గూడ యుక్తిసహమే యగును.[1] కాళిదాసు గోదావరీ తీరపు విదర్భదేశమున జనించి మహా కవియై వైదర్భి రీతి నిర్మాత యై యుజ్జయినిలో విక్రమార్కు-నాస్థానమునఁ జేరి యక్కడి కవి రత్నములలోఁ దరళ మై వెలసి యుండ వచ్చును.

మే ఘ సం దే శ ము.

సంస్కృత వాఙ్మయమున మేఘసందేశమున కసాధారణ గౌరవము గలదు. స్వరూపమునఁ జిన్నదయ్యును

1 రామగిరి చిత్రకూటములు గోదావరీ తీరమున భద్రాద్రి ప్రాంత ముల నున్నవే యని నలువ దేండ్లకుఁ బూర్వము శ్రీ కె. వి. లక్ష్మణ రావుగారు తిలక మహాశయుని 'కేసరి' పత్రికలో వాదము సలిపి నిరూ పించిరి. ఆంధ్ర సాహిత్యపరిషద్రజతోత్సవ సంచికలోఁ బైయర్థమే శ్రీ సాగి వేంకట నరసింహముగారి 'రామగిర్యాశ్రమేషు' అను వ్యాస మున మరల నిరూపింపఁ బడినది.

గావ్యగుణములఁ బట్టి యిది యుత్తమ కావ్య మనఁ దగి నది. కవి కుల గురుని తక్కిన కావ్యముల కంటె నిందు వ్యంగ్యార్థ వైభవ మధికముగాఁ బొందుపడి యున్నది. కొందఱు కాళిదాసు తన విప్రయోగ వ్యథనే యేతత్కావ్య రూపమున వెలార్చుకొనె నందు రని యింతకు ముందే వాకొంటిని. అందలి [1] శ్లోకములఁ బరిశీలింతు మేని యది యట్లే కాఁబోలు నని తోఁచును. యక్షుని విరహా కాతరత, యక్షీ సౌశీల్యము, నిందుఁ జక్కఁగాఁ బ్రదర్శింపఁ బడినవి. మేఘ మార్గమున నదీ నగ రాది వర్ణనము, అలకా వర్ణనము, యక్ష నిలయ వర్ణనము, యక్షీ స్వరూ పాది వర్ణనము, సందేశ రీతి, యిం దసామాన్య కవితా చాతురీ ధురీణములు గా నున్నవి. వర్షర్తు రామణీయక మిందు వాల్మీకి వర్షర్తు వర్ణనమును దలఁపించుచు మనోజ్ఞముగా నున్నది. రసిక దంపతి వియోగ వ్యథా మాత్ర కథా ఘటిత మై సార్వదేశికము సార్వకాలికము నగు తీరున స్వారస్యము వెలార్చుచుండుటచే నీకావ్యము ప్రపంచ వాఙ్మయముననే ప్రఖ్యాతి కెక్కినది. సంస్కృతమున దీనికి నూటఱెంటిదాఁక ననుకరణములు, నిరువదింటి

---

1 పూర్వమేఘమున 16, 25, 26, 29, 38, 39, 45; ఉత్తర మేఘమున, 4, 22 శ్లోకములు చూడుఁడు.

దాఁక వ్యాఖ్యలు వెలసినవి. కాని యా యనుకృతు లేవియు దీనికి దీటు గాఁ జాలక పోయెను. మేఘసందేశము జాతి రత్నమే. అనుకరణము లెల్లఁ బోఁత రత్నములే. వ్యాఖ్యానము లన్నింటిలో నాంధ్ర దేశీయుఁ డగు మల్లినాథుని వ్యాఖ్యానమే ప్రఖ్యాత మైనది. 'మాఘే మేఘే గతం వయః' అని యాతఁ డనె నఁట. భారతీయుల యెల్ల భాషలలోను నింక నెన్నో ఖండాంతర భాషల లోను నిది పరివర్తిత మై చిత్తరువులతోఁ గూడ ముద్రిత మై వెలసినది. మన దేశమున నే నెఱిఁగి నంతలో నింతకు ముం దిది వంగ భాషలోను హిందీ భాషలోను బద్య రూప పరివర్తనములతోఁ జిత్రములతో ముద్రిత మైనది.[1] ఇట్లిది భాషాంతరములందుఁ బరివర్తనములఁ బడయుట య

1 వంగ చిత్రములలోఁ గొన్ని చాల సుందరము గా నున్నవి. రంగుల యచ్చు దానఁ జాల మేలిమి కెక్కినది. నాగరీ ప్రచారిణివారి హిందీ ముద్రణమునఁ గూడఁ గొన్ని చిత్రములు చక్కఁగ నున్నవి.

'చిత్ర కళా కోవిదుఁ' డగు శ్రీ తలిసెట్టి రామారావుగారీ యాంధ్ర ముద్రణమునఁ గడుఁ జక్కని చిత్రముల రచియించిరి. ఇందుఁ జిత్ర రచన తెలుఁగు పోలుపులతో నున్నది. యక్షుని మేఘాలోకచిత్ర మిందు సుందరతరము.

ట్లుండ మన తెనుఁగుననే యిర్వదింటి కించుమించుగాఁ బద్య రూప పరివర్తనములఁ బడసినది. సంస్కృతాంధ్ర భాషా సర్వంకష ప్రజ్ఞు లగు శ్రీ వేదము వేంకటరాయ శాస్త్రిగారు ప్రతి పద టీకా తాత్పర్య వివరణ పద ప్రయోజ నాదులతో దీనిని బ్రకటించుట యాంధ్రులకు బహూపకారక మయ్యెను. ప్రాచీన వర్తమా నాంధ్ర కవీశ్వరు లనేకులు తెలుఁగు నేసిన మేఘ సందేశముల నెన్నింటినో నే నెఱుఁగుదును గాని వానిలోఁ బెక్కింటి కంటె శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు కొంత స్వాతంత్ర్య ముతోఁ జేసిన తెలుఁగు సేఁత గుణోత్తర మనుకొంటిని. అది యట్టిది గాఁ దోఁచుట చేతనే కాఁబోలు శ్రీ శ్రీ జయపు రాధీశ్వరులు దానికిఁ గృతి పతు లయిరి. ప్రస్తుత పరివర్తనము

మొయిలు రాయబారము [1]

శ్రీ పిచ్చయ్య శాస్త్రిగారు కయికొన్న స్వాతంత్ర్య మును బరిభావించి యంత కింక నెంతో సంతనగా దీర్ఘ

---

1 మేఘసందేశ మని, మేఘదూత మని, సంస్కృత గ్రంథమునకుఁ బేళ్లు. అందలి 'దూత' 'సందేశ' పదములకు 'రాయబారము' సరిపడునా

సమాస దూ రాన్వ యాది క్లేశములు తొలఁగఁ ద్రోసి కొని వెలసినది. మఱియు నిది యల్లనల్లన విరియుచు వల్పులు గొల్పుచు నమృత బిందు లొలుకు నలరు రేకులఁ బోలె సులలితము లై జిలుజిలు మనఁ జలువలఁ జల్లుచుఁ జవులఁ జిందుచు విందులు గొలుపుచు నున్న పలుకుల పొలుపుతో మురిపపు టొయ్యారపు టూపుఁ దోపించు శయ్యతో దేసి తెలుఁగు తీరునఁ గడుఁ దియ్య మయిన పాట సొరుతో నిఁక నిట్లు తెలిఁగించు టన్యుల కసాధ్య మనఁ దగిన ట్లున్నది. పాఠక హృదయముల నీ రచన వల వైచి తివిచి నట్లు వశము గావించుకొను చున్నది. సంస్కృత రచనలఁ గల వ్యంగ్య వైభవ మెల్ల నిందు మిక్కిలి చక్కఁగాఁ జవిగొనఁ దగి నట్లు సంరక్షిత మయినది. ఇంతకు ముం దాంధ్ర కవీశ్వరు లనేకులు • బహు సమర్థులే

యని సందేహించితిని. ఆసంస్కృత పదముల కంతకంటెఁ జక్కనిపదమిం కొక్కటి తెలుఁగునఁ గాన రాలేదు. ఇట్టి శృంగార సందేశమునే శ్రీనాథుఁడు 'రాయ బార' మని పేర్కొనెను.

చూ. శృంగార నైషధము, ఆ. 4 ప. 95.

'ఉన్మాదులు సంఘటింపఁగ సమర్థులె యెందును రాయబారముల్.'

తెలిఁగించినను నా యన్నింటికంటె నీ మొయిలు రాయబారము గుణోత్కర్షము గల దనుట నిర్వివాద విషయము. అందఱు తెల్గునేతలు నిందుకు లోఁగిపోవుటకుఁ బ్రస్తుత కవికిఁ దెలుఁగుఁ బలుకుఁ బోలఁతిని నాలుకపై వలసి నట్లెల్ల నాట్య మాడింపఁ గల మెలపును, దెలుఁగు నాఁట నేఁడు విలసిల్లుచున్న దేశి రచనా పరిణామముఁ జక్కఁ దిలకించి దిద్ది తీర్పఁ గల నేర్పును, అసాధారణ మగు ర సార్ద్రి హృదయతయుఁ బ్రధాన కారణములు.

దే శి ర చ న.

తెల్గు బాసకు దేశి యగు ఛందో రచన నన్న యాదుల నాట నుండియు నంతగాఁ బ్రాముఖ్యముఁ బడయ దయ్యెను. ఈనడుమనే యది పరిపోషణముఁ బడయ సాగినది. ఈవిషయ మెల్లఁ బ్రపంచించుట కిది చోటు గాదు. శ్రీ ప్రసాద రావుగారు మందాక్రాంతా వృత్తములలో నున్న సంస్కృత గ్రంథమును దెలుఁగున దానికిఁ జేరికగాఁ జెప్పఁదగిన దేశి చ్ఛందో భేదములతోఁ దెలిఁగించిరి. అవి సీస, ద్విపద, తరువోజ, రగడ, రచనల కంది పొంది యున్నవి. మూలము ప్రతిపద చమత్కార భరిత

మయిన కాళిదాసు కృతి యగుట, పరివర్తనము రససిద్ధుని రచన మగుట, ఛందము దేసి యగుట, యీ తెలుగు కృతి కింత పొలుపు గూర్చినవి.

సీస పద్య ప్రథమ దళ సమాన గతితో నైదు మాత్రల గణములు గలిగి, మందాక్రాంతా ఛాయ గల పద్యముగాను, సీసచ్ఛాయ గల పద్యముగాను, ఖండగతి-ఝంపె-చాపు-తాళములలోఁ బదములుగాను, అధ్యాత్మ రామాయణకీర్తనము, గజేంద్ర మోక్ష కీర్తనము (రాజేంద్ర విను సుధా రాశిఁ ద్రి-కూటాద్రి-ఇత్యాదికము)ల మట్టునను, హృద్యముగాఁ జదువఁ దగి యున్నది.

ఛంద మిందు మాత్రా గణ ఘటితము గాన గురు లఘ్వక్షర పరివర్త నానుకూల్యము, యతి ప్రాసాన్యతర సంధాన సౌకర్యము, అలల వంటి పెద్ద పెద్ద చరణముల యూపుటొయ్యారము, సమకూరి కవికిఁ బరివర్తనమున సై్వర విహార సౌఖ్యము నొసఁగినవి. రచనము లిట్టివి మన తెలుఁగునఁ బ్రాఁత కాలపు యక్ష గానములలోఁ గాన నగును. కందుకూరి రుద్ర కవి రచించిన సుగ్రీవ విజయమునఁ బదముల నిందుకుఁ దార్కాణగాఁ జూడఁదగును.

కాని వానిలోని దేశి రచన లీకృతిలోని రచనల వలె నిగ్గులు దేరినవి గావు.

ఇది యక్షగానమే

యక్షులు (జక్కులు) కథా పాత్ర వేషములు గొని నృత్య గేయాత్మకముగాఁ బ్రదర్శించు దృశ్య రచనమునకు యక్ష గాన మని పేరు. తొలుత నవి శ్రీశైలాహోబల పర్వతాదు లందుఁ బ్రదర్శితము లగుచుండెడివి. ఇదియు నేక పాత్ర ప్రయోజ్యము, దృశ్య రూపకమే. ఇదియు నృత్య గానాభిన యానుగుణ మగు రచనా చమత్కృతి గలది యే. ఇందు యక్షుఁడే కథా నాయకుఁ డగుట మఱియు విశేషము. ప్రధాన గ్రంథ మెల్ల గేయాత్మక ముగా నున్నను గ్రంథ కర్త కడు నేర్పుతో మూల మందలి గ్రంథారంభ శ్లోకముల నైదింటిని చూళిక గాను, నాయకుని స్వాగత సంభాషణము గాను బరివర్తిం చుటచేతను గ్రంథాంతమునఁ గూడ సంస్కృతమున దొరకుచున్న ప్రక్షిప్త శ్లోకములకు సరస సంగతి గల్గు నట్లు మంగళాంతత యేర్పడు నట్లును, కథా చమత్కృ తిని గల్పించుటచేతను వర్ణనైకాత్మక మయిన కాళిదాసుని

మేఘ సందేశమున కీ మొయిలు రాయబారమున గానాభినయ చమత్కార సమంచిత మయిన దృశ్య రూపకత సమకూడినది.

మకుటములు

గ్రంథ కర్త తన గేయ రూప పరివర్తనములకుఁ బెక్కింటికి మకుటములఁ గూర్చెను. అవి కొన్ని సరిగా మూలమునకుఁ బరివర్తనములు. కొన్ని మూలానుగుణము లగు కల్పనా విశేషములు. పూర్వార్ధమున కెల్ల నన్వితమగు మకుటము (పల్లవి) చాలఁ జమత్కృతి గలది.

"క్రొమ్మెఱుపు వగలాఁడి కూర్మి సంగడికాఁడ !
క్రొమ్మొయిలు తేడ! గయికొమ్ము నావిన్నపము;
నెమ్మి............
..............సారస్యము గలాఁడ!"

పలుకు పొంక (సౌశబ్ద్యము) మిందుఁ గులుకులాడు చున్నది. కాళిదాసుని వ్యంగ్య గౌరవ మిందు గడలుకొన్నది. క్రొమ్మెఱుపు వగలాఁడికిం గూర్మి సంగడీఁడవయి కూడి వినోదించు చుంటివి గాన నీవే నా నెయ్యురాలి యెడఁబాటువగపును గుఱుతింపఁ గల్గుదువు. జీవన

మిచ్చి సర్వ లోకమును దేల్చు సారస్యము నీ కున్నది. కావున నా విన్నప మాలింపను బాలింపను గల్గుదువు. అని యిందు ధ్వని. ఇట్టి ధ్వని చమత్కృతి కాళిదాసుని కృతిలోఁ బిక్కటిల్లి యున్నది.

శ్రీ వేంకటరాయ శాస్త్రులవారు తమ యాంధ్ర వ్యాఖ్యానమునఁ బద ప్రయోజన మను పేర నిట్టి వ్యంగ్య చమత్కృతులఁ జాల వివరించి యున్నారు. శ్రీ ప్రసాద రావుగా రా వ్యంగ్యార్థముల కెందును భంగము గల్గని యట్లు, అంతే కాక పరిపోషణము గల్గు నట్లు, తమ తెలుఁగు నేత వెలయించిరి. అట్టి పట్టు లనేకములు వివరించి తెలుపఁ దగినవే యయినను విస్తర భీతిని విడుచుచున్నాను. పూర్వ మేఘమునఁ దొలి నైదు శ్లోకములుం బోను గడమ యెల్ల నలకా మార్గ వర్ణ నాత్మకములే కాన యన్ని పాటలకు నిదియే పల్లవి యై యుల్లాసము గొల్పుచున్నది. పాట పాటకును నీ పల్లవి యనుగత మై యాశ్లోకార్థము మేఘునిఁ గూర్చి య త్యుక్తి యగుటను స్మరింపఁ జేయు చున్నది. ఉత్తరార్థమున–"కలిమిచెలి కాఁపురము మా యలకా పురము......" ఇత్యాదికము కవి కల్పితము. అలకా పుర వర్ణ నాత్మకము లగు పండ్రెండు శ్లోకములకు

నీ మకుటము పసుపడి యున్నది. యక్షుఁడు తన యింటి పట్టు నానవాళ్లు చెప్పు శ్లోకము లేదు నాకు మేఘ సందేశ మునఁ గడు వేడుక గూర్చుచుండును. తెలుఁగు నేత లలిత లలితముగా నున్నను నీశ్లోకములు గూడ దేశి గేయ రూపముగానే యుండఁ దగిన వనుకొనుచున్నాను. యక్షీ స్వరూప వర్ణ నాత్మకము లగు రెండు పద్యములును శ్రీనాథుని సూర్య శతక శ్లో కాంధ్రీకరణములఁ దలపించుచు మనోజ్ఞములు గా నున్నవి.[1] వీని తెలుఁగు నేత తీరు కవి శేఖర శ్రీ వడ్డాది సుబ్బారాయ కవి కృత్యుపజ్ఞమై శ్రీ పిచ్చయ శాస్త్రి రచనమునఁ దెలుఁగుఁ బొలుపున విరివిసెంది, విందుగొల్పి యిందు గేయతం బడసి కడుం గడు విందు గూర్చుచున్నది.

యక్షుని సందేశము శ్రోత్ర పేయ మైన దని "సందేశం మే........శ్రోష్యసి శ్రోత్ర పేయమ్" పూ. మే. శ్లో. 13 న. యక్షో క్తి రూపమునఁ గాళిదాసు చెప్పెను.

---

1 చూ. శాత శ్యామాలతాయూగ పరశు రివ ... సూర్య శతకము చిఱుసానఁ బట్టించి చికిలి సేయించిన గంద్ర గొడ్డలి......

(కాశీ ఖండము.)

ఉత్తరమేఘమున నా సందేశము 10 శ్లోకములలో నున్నది. అందు "శ్యామాస్వంగం..." అను శ్లోకము మొదలు 6 శ్లోకములలో యక్షుని విరహావస్థయు, "న త్వాత్మానం" అను శ్లోకము మొదలు 4 శ్లోకములలో నిరాశ చేఁ బ్రాణములు గోల్పోవల దని యక్షీ నోదార్చుటయుఁ గలవు. మొదటి 6 శ్లోకములకు "జీవితేశ్వరి! నిన్నుఁ బాసియు.....వినఁగదే" అను మకుటమును, కడమ 4 శ్లోకములకు, "తెగువ సేయకు మాస తెగఁ గోసికొని........మన్నింపుమా" అను మకుటమును విషయానుగుణముగా సందర్భోచితముగా 7 మాత్రలును 5 మాత్రలును గల గణముల గీతికలలో శ్రీప్రసాదరావుగారు కల్పించిరి. ఆ సందేశ మందలి 'శ్రోత్రపేయ' త శ్రీప్రసాదరావుగారి తెలుఁగు సేఁతలో మూలాధిక మై మురిపించుచున్నది.

ఇది ప్రయోగార్హము.

రస భావ మయ మయిన కథార్థము, అభినయ నాట్య గానానుకూల్యముతో నంద చందము లొదవిన పద బంధమును గల యీ గేయ రూపకము రసిక విద్వ

త్సామాజిక సముఖమునఁ బ్రయోగమును బడయఁ దగి యున్నది. సామాన్య జనులు సామాజికు లగుచో దీని ప్రయోగ సౌభాగ్యము ననుభవింపఁ జాలరు.

కృత్యాది రచనలు.

శ్రీ సూర్య ప్రసాదరావుగారు రచించిన పద్యములు 'పెంపుడు బిడ్డ' యన్నవి సుమనో మనోజ్ఞములు. 1, 4, 5, 13, 17, పద్యములు చదువుటలో నా తలఁపులు పులకరించినవి. శ్రీ సాహిత్య సమ్రాజులు శ్రీ శ్రీ శ్రీ విక్రమ దేవ వర్మ మహారాజులుంగారి దత్త పుత్త్రికా కళ్యాణ పద్యములు కవితా రచన మయ్యుఁ గవి కల్పన గాక నిక్కపుఁ బల్కుఁ జక్కందనముతో నిగ్గులు దేరి యున్నవి. కాళిదా సాశ్రయ మగు విక్రమ నామమునకు నాంధ్ర కాళిదా సాశ్రయ మగు విక్రమ నామమునకు నైక్యమును, గృతి కన్యను బెంచుకొని రామార్పణము గావించుటలో విక్రమ భూపునకు జనక సమానతయు నందముగాఁ బొందుపడినవి. వీని యన్వర్థతలో నేదో యాచితి యనభివ్యక్త మై స్ఫురించు చున్నట్లున్నది. శ్రీ సూర్యప్రసాదరావుగారి తండ్రిగారు శ్రీ తమ్మయరాట్క-

వీంద్రులు శ్రీ ముక్కవిల్లి సాంబయ్య శాస్త్రిగారను విద్వత్కవివర్యుల నాస్థాన కవిని గాఁ గొని పోషించిరి. ఇట్లు విద్వత్ప్రోషకతను బడసి భూనేత యై వెలయు శ్రీ ప్రసాదరావుగారిని గౌరవాస్థాన కవినిగాఁ బరిగ్రహించుటచే శ్రీ విక్రమ దేవ వర్మ మహారాజులుంగారికి సాహిత్య సమ్రాడ్బిరుదము సార్థక మయినది.

నేఁటి యాంధ్ర కవీశ్వరులలో నుత్తమోత్తముల నేటి వ్రేళ్లపై లెక్కింపఁ బూనుచో శ్రీ సూర్య ప్రసాద రాయ కవి గారందుఁ గుడి చేతి వ్రేళ్ల లెక్కలోనే కుదురొక్కనఁ గలరు. నిస్సామాన్యముగాఁ గాళిదాస కృతులఁ దెలిఁగించుటచే వా 'రాంధ్ర కాళిదా' సనఁ బరగిరి. ఈ బిరుదము 'అభినవదండి,' 'ఆంధ్ర వాల్మీకి' ఇత్యాది బిరుదములఁ బోలిన దగుటలో స్వారస్యము లేదు. సంస్కృత వాఙ్మయమున వాల్మీకి, కాళిదాసు దివ్య కావ్యముల రచించి పేర్వెలసిరి. సంస్కృత వాఙ్మయమున వారి కెట్టి స్థానము గలదో యట్టి స్థానము నాంధ్ర వాఙ్మయమున నాక్రమించిన వారికే న్యాయ్యముగా నా బిరుదములు చెల్లఁదగినవి. శ్రీ ప్రసాదరావుగారు స్వయముగా నపూర్వకల్ప

నలతో నట్టి కృతుల రచింపను, గాళిదాసు నంత గౌర వము గడింపను నర్హులే యగుదు రని నా నమ్మకము. ఇఁకఁ బై పరివర్తనములతో పాటు స్వతంత్ర కృతులను గూడఁ గూర్చి సరి యయిన తీరున నాంధ్ర కాళిదాస బిరుదమును శ్రీ ప్రసాదరావుగారు, అత్యంత మన్వర్థపఱుచుకొనఁగలరు గాక !

శ్రీ మహారాజులుంగారి యాస్థాన మం దింతకు ముందు శ్రీ సెట్టి లక్ష్మీనరసింహము కవి రత్నముగా నుం డెను. ఆయన లేని కొఱంత మాయు నట్లు శ్రీ ప్రసాద రావుగారు మరల దొరకుట శ్రీ మహారాజులుంగారి యదృష్ట విశేషమే. శ్రీ విక్రమ ప్రభులు మఱియు నెన మంద్రఁ గవి రత్నముల నాస్థానిలోఁ జేర్చుకొనఁ గలరు గాక !

సరస సత్కవితా విశారదుఁడు సూర్యప్ర
సాద రాణ్మణి పూర్వజని కృతామిత పుణ్య
పరిపాకమునఁ గాంచె బహు కావ్య కన్యకల
సురుచిరాలంకార సుందర తరాకార
వరణీయ గుణ వృత్తి వాక్చమత్కృతి మతుల

వారలెల్లను భాగ్యవతులే, యయిన నేమి
మురిపంబు పరువంబు ముద్దు ముచ్చటలు నిం
పును సొంపు నధిక మోామొయిలుఁగన్నియ! నీకె.

ప్రాఁత కాలపు వేష భాష లిప్పటి కావ్య
బాలికల్ మెచ్చ రని పరికించి నీతండ్రి
స్వాతంత్ర్యమును దొంటి సంప్రదాయముఁ జక్క
సమకూర్చి పద పద్య సంగీత నాట్య రస
చాతురుల్ నేర్పి నిను జనముద్దుగాఁ బెంచె
సభలలో నీ యాట సొరు పాటల తీరు
ఖ్యాతి కెక్కించె విక్రమ భూపు మెచ్చించెఁ
బ్రీతి నాయన కిచ్చెఁ బెంపకపు బిడ్డగాఁ;

పరమ పురుషునకు రఘుపతికి ని న్నర్పించి
తరియించినారు నీ తండ్రి పెంపుడు తండ్రి
చిరకాల మఖిలాంధ్ర సీమ నలరించుచును
వెలుఁగుమా సుకృతి! యాశీర్వచన మిది నీకు

మొయిలు మెఱుఁగులు

సరవి నిఁక నీవంటి సత్కావ్య కన్యకలు
జనియింత్రు గా కాంధ్ర జగతి సత్కవులకును
దొరలుఁ గావుత నిరంతరము దొంతరలు దొం
తరలుగా సుకృతి సంతతుల కుద్బోధములు.

శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య
విద్యాలయము,
తిరుపతి 1-10-40.

వేటూరి. ప్రభాకరశాస్త్రి.

శ్రీ

రామచంద్రపరబ్రహ్మణే నమః

గురుభ్యో నమః.

పెంపుడు బిడ్డ

అన్వయం పావితుం భానో ర్నిమే ర్లోకాన్ కవే ర్వచః,
అవతారో యయోః పృథ్వ్యాం దంపతీ తౌ భజా మ్యహమ్.

గురుస్మృతి

అమర కీర్తిఁ దమ్మయ మహాకవీంద్రుని
జనక నిభుని నాదు జనకుఁ దెలుతు
వేద మూర్తి ముక్కవిల్లి సాంబయ శాస్త్రి
గురు సమాను నాదు గురునిఁ గొలుతు.

మునుపు గురుల కడఁ 'సరాజ్యము'
మొదలు వెట్టిన నాఁట నుండియు
ననుదినమ్మును జదువు శ్లోకముఁ
దెనుఁగు సేయుచు నుండు నప్పుడు
తనదు పోకడ లెడఁద నాటుచుఁ
దన్మయత్వము నలవరించిన
ఘనుని మత్కవితా కళాగురుఁ
గాళిదాసునిఁ గొల్చెదన్.

పెంపుడు బిడ్డ

1

కమ్రానేక కళా రసజ్ఞ ! బుధలో
కస్తోత్ర పాత్రా! కవీం
ద్రామ్రత్నాజవనీ వసంత ! బహుభా
షారాధన ప్రక్రియా
నమ్రస్వాంత ! మనోజ్ఞ కావ్య రచనా
నంద స్మృతీ ! సాహితీ
సమ్రాట్సద్బిరుదాంక ! విక్రమ మహీ
శా ! నీకు దీర్ఘాయు వౌ.

2

నీ ధర్మ పాలనా నిరతి వెల్లడి సేయుఁ
బూజ్య యశా జయపురీ రాజ్య లక్ష్మి
నీ మహౌదార్య చర్యా మహత్త్వముఁ జాటు
నతు లాంధ్ర విశ్వకళాలయమ్ము
నీ విశ్వ వినుత భాషా వైదుషిం దెల్పు
మహిత సాహిత్య సమ్రాట్టు బిరుదు
నీ దయా సత్య శౌ చాదులం బ్రకటించు
రాజర్షి సత్పదార్హ ప్రవృత్తి

బహుళ భవదీయ సుగుణ సంపదల పెంపు
నిండు జాబిల్లి పండు వెన్నెలల నవ్వ
నీ లసత్కీర్తి సతియ వర్ణింప నేర్చు
విబుధ నుతి పాత్ర ! విక్రమోర్వీ కళత్ర!

3

దేవి భాగవతమ్ముఁ దెలిఁగించి స్థిర యశ
స్తనుఁ డైన కవి లోక చక్రవర్తి
దీనార్థి కవి బుధాధీ నార్థుఁ డై లోక
విఖ్యాతిఁ గన్నట్టి విశ్వదాత
పరమ భాగవతుఁ డౌ ప్రహ్లాదునకు సాటి
యగు విష్ణు భక్త లో కాగ్రగామి
ఘన తత్త్వ విదుఁ డైన జనక రాజర్షి కిం
బ్రతి యనం దగు మహా రాజ యోగి
పౌరుష జ్ఞాన కీర్తులం బరఁగు మేటి
యైన నాతండ్రికిని దమ్మయ ప్రభునకు
నఖిల కళ్యాణ గుణ రాశి వైన నీవు
బాల్య మిత్రుండ వగుట మా భాగ్య మధిప!

4

పదియును నాల్గు మాసముల
ప్రాయమునం బితఁ బాయు దుర్దశా
స్పదునకు నాకు ని న్గనెడు
పట్టున భూవర ! తండ్రిఁ గన్న చో
నొందవెడు భక్తియుం జనవు
నూఁటఁ గొల్పి తనంతఁ బొంగు నా
హృదయము సాక్షి సూవె పిత
యే పిత నెచ్చెలి యన్న సూక్తికిన్.

5

తనవలెఁ బుత్త్రుఁడున్ సుకవి
తాచణుఁ డైనపు డెంత ప్రీతి గ
ల్గునో కవి యైన తండ్రి కిది
గో ! యది నీ మొగ మందుఁ దోఁచెడున్
జనక సమాన ! యట్టి పితృ
సమ్మద సంపద నాకుఁ జూపి నన్
దనిపితి గాన నీవు పితృ
దైవమ వంచు నమస్కరించెదన్.

6

అసమానం బగు పుత్త్రవత్సలత న
న్నర్థిం గటాక్షించు నీ
లసమా నాదృతికిం గృతజ్ఞతను దె
ల్పం గోరి నే నియ్యెడన్
దసరా కానుక గాఁగ మా మొయిలుఁ గ
న్యన్ నీకు నర్పింతు నిం
పెసఁగం బెంపుడు బిడ్డగా మనుమరా
లీ బాలఁ గైకోఁగ దే.

7

సకల లోకము మెచ్చు సరసతా గరిమచేఁ
గవి కులామోద సంకలన చేత
సరసులకును నింపు సమకూర్చు పెంపుచే
విష్ణు పదాధీన వృత్తి చేత
మెఱుఁగు లీనెడు మేలి మెలఁకువల్ కలిమిచేఁ
దాప మార్చెడు చల్లఁదనము చేత
మిన్నందు విపుల భావౌన్నత్య యుక్తిచే
సుకృతి గీతామృత ప్రకృతిచేత

పెంపుడు బిడ్డ

నిన్నె పోలిన దీ మొయిల్ కన్నె మిన్న
గొనములం బట్టి యిది నీకుఁ గూఁతు రనుట
కన్నిటం దగి యున్న దట్లగుటఁ జేసి
కూఁతుఁగ దీనిఁ గొని పెంచుకోఁ గదయ్య!

8

పువుఁదేనె సోన లై చెవుల పండువు సేయు
కలికి పల్కుల ముద్దు లొలుక నేర్పుఁ
బద్దెములోఁ బాట పాటలోఁ బద్దెముఁ
గూడి రా హాయిగాఁ బాడ నేర్పు
నరఁటి పం డొలిచి తా నఱచేత నిడు రీతి
భా వార్థములఁ దేటపఱుప నేర్పు
గా నాభినయ నాట్య కవితా కళలఁ గూర్చి
యరు దార నాటకా లాడ నేర్పు
సర్వ గతుల నీకును సంతసమ్ముఁ గూర్పుఁ
గాళిదాస సత్కవి మేఘ కావ్య కల్ప
పుష్ప సౌరభ లహరికా మూర్తి యైన
మా మొయిలుఁ గబ్బపుం గన్నె భూమహేంద్ర!

9

పితృ సఖుఁడ వైన నీకు సంప్రీతి నించు
నంచు నిక్ష్వాకు వ్య కన్య నర్పించి నాఁడ
ననుఁగు బిడ్డను దీని రామునకుఁ దక్క
నన్య దైవతములకు నీయకుము తండ్రి !

10

మా కబ్బుపుఁ గన్నియలు త్రి
లోకైకారాధ్య భక్తలోక ప్రియు సీ
తా కాంతు నమ జ్జనతా
శ్రీకరునిం దక్క నొరులఁ జేకొనరు సుమీ.

11

హృదయ గర్భము నుండి యుదయింపకయ మున్న
శ్రీరామ విభు నే వరించు వ్రతము
నకలంక విమల తారక మంత్ర రాజమ్ము
ననుపదమ్ము జపించు నట్టి దీక్ష
సకల లోకాత్ముఁ డీశ్వరుఁ డన్న దృఢ బుద్ధి
లోకమ్ము సేవించు లోలతయును

బఠిత్ర లోకమున కవ్యయ మహానందాను
సంధాన మిడు శక్తిసంపదయును
నపున రావృత్తిపద సుఖావాప్తి నాత్మ
విభునిచేఁ దమ తండ్రి కిప్పించు నెనరు
గలిగి యుందురు మత్కావ్యకన్య లెల్లఁ
గాన నిక్కన్నె జానకీ జాని కిమ్ము.

12

జన్న పున్నెల నాఁగటి చాలు గన్న
కన్నె సీతఁ బెంపుడు బిడ్డగా గ్రహించు
జనకు రీతి మా మొయిలుఁ గన్నెను గ్రహించి
ప్రీతి శ్రీరామ విభున కర్పింపు మధిప!

13

మహార్తికముఁ సువర్ణ మయ
మండన యుక్తముఁ జేయు రీతి స
ద్భక్తి ధనంబ కట్నముగఁ
ద ద్రఘు రాముని కీశు భార్గవా
గ్రక్తి ఘటించు నిమ్మొయిలుఁ
గన్నియ నర్పణ సేసి తత్కృపఁ

ము_క్తిసతీ స్వయంగ్రహణ
మోద సుధాంబుధిఁ దేలవే నృపా!

14

అన్యుల్ సత్కవు లెందఱో స్వకృతి క
న్యా దానముల్ సేసి త్వ
న్మాన్యారాధన ధన్యులై మనిరి స
మ్యగ్భ_క్తి శ్రీ భ_ర్తకుఁ
గన్యాదానము సేయఁ దగ్గ కృతి క
న్యన్ నీ సుతం జేసి తా
ధన్యుం డౌ టిది నాకు నొక్కనికె కా
దా చెల్లె రాజో_త్తమా!

15

కూఁతు కొడుకును గొడుకుగాఁ గొని యశేష
వితత జయపురీ రాజ్య మిచ్చితివి దేవ!
కొడుకు కూఁతుఁ గూఁతురుగాఁగఁ గొంటి విపుడు
దీని కే మీయఁ గల వీవె దీవనలను.

16

అతుల సౌభాగ్య రేఖ నై యలరు నీదు
నను(గు బిడ్డ సువర్ణ రేఖాంబ వోలె
ముద్దు(బెంపుడు బిడ్డ యిమ్మోయిలు(గన్నె
గూడ నీ కూరిమిని జూఱగొనును గాక!

17

విక్రమ ప్రభు పోషణా వెలసె నాడు
కాళిదాసుని యమ్మేఘ కావ్య కన్య
విక్రమ ప్రభు కూ(తు రై వెలసె నేడు
బళిర! మాచిన్ని మొయిలు(గబ్బంపు(గన్నె.

ఇట్లు,
భవ ద్విధేయు(డు,

జయపురము,
ప్రమాథి సం॥
విజయదశమి.

త్రిపురాన వేంకట సూర్య ప్రసాదరావు,
దంతపుఱుండా మాల్కుదారు,
సిద్ధాంతము.

శ్రీ

రామచంద్రపరబ్రహ్మణే నమః

గురుభ్యో నమః

దత్తకృతిపుత్త్రికా సమర్పణము

1

శ్రీరామ! సూర్య వంశ
క్షీరాంబుధి పూర్ణ సోమ! శ్రిత జన రక్షా
పారీణ కృపారామా!
తారాచల నిలయ జపిత తారకనామా!

2

చిన్నారి మొయిలుఁ గబ్బపుఁ
గన్నియ నీ కర్పణమ్ము గావించుటకున్
మున్నుగ నా యొనరించెడి
విన్నపముం జిత్తగింప వే రఘురామా!

3

మత్స్యఖుం డైన తమ్మయ రాట్కవీంద్రుని
పుత్త్రరూపం బైన పుణ్య ఫలము
సకల భారత మహీ సార్వభౌమ కుమార
కరదత్త బహుమతుల్ గనిన సుకృతి

దత్తకృతి పుత్త్రికా సమర్పణము

రఘువంశ ముఖకావ్య రచనా గరిమ 'నాంధ్ర
కాళిదా' సని పేరుగన్న సుకవి
నిత్యమ్ము లో కొత్తు నిను బత్తిఁ గబ్బంపుఁ
బూవులం బూజించు పుణ్యశాలి
రామ! నీ భక్తుఁ డైన సూర్యప్రసాద
రాయ 'కవిభూషణుఁడు' సుధీ రంజకముగఁ
గలికి పాటల నెఱ యాటకత్తె యైన
చిన్ని క్రొమ్మొయిల్ కబ్బంపుఁ గన్నెఁ గనియె.

4

కని తొలు దొల్త నిమ్మొయిలుఁ
గన్నియ నా కడకుం దనంతఁ జ
య్యనఁ గొని తెచ్చి "నీ మనుమ
రా లిది 'తాతకు నాదు పాట లా
దిని వినిపించి మెప్పుగొని
దీవన లందెద' నంచు నెంచి వ
చ్చిన" దని తెల్పి చక్క విని
చెక మదధిష్ఠిత సత్సభా స్థలిన్.

దత్త కృతి పుత్త్రికా సమర్పణము

5

కాళిదాస సుకవి కవితా కళకుఁ దోడు
గాన కళయు జోడుగా నెలర్పఁ
దెలుఁగుఁ బలుకుబడులఁ దులకించు నాపాట
నిండు సభకుఁ జెవుల పండు వయ్యె.

6

మాల మేఘామృత రసమ్ము జాలువాఱఁ
బలుకుఁ జెలి జోడు పాలిండ్ల పాలు గ్రోల్చి
వింత మెఱుఁగులు పచరించి విందు సలిపె
నీ మొయిలుఁ గన్నియ విశేష మేమి చెప్ప!

7

కావ్యగతి మార్పకయ నాటకముగ మార్చి
మేఘమునకు నపూర్వంపు మెఱుఁగుఁ గూర్చి
జక్క నటునిగఁ జేసి ప్రసాద సుకవి
కట్టు దప్పని స్వాతంత్ర్య గరిమఁ జూపె.

8

రఘుకులాధీశ! నీ కృపాశ్రయము కతన
సత్కవితఁ దంద్రికిని బరాజయముఁ గూర్పఁ

జాలు కొడుకయ్యెఁ బో మా ప్రసాదరాయఁ
డంచు లోలో మహానంద మంది నాఁడ.

9

మెచ్చును నచ్చెరువుం గొని
ముచ్చట పడు నాకుఁ దనదు మొయిలు సుత నతం
డిచ్చెం బెంపుడు బిడ్డగ
నిచ్చలుతం గొ మ్మటంచు నెంతయుఁ బ్రీతిన్.

10

ఇచ్చి రామవిభు వరించుట మా కావ్య
కన్యకలకు వ్రతము గాన దీని
నల రఘూద్వహునకె యర్పింపఁ దగు నంచు
నతఁడు సెప్పి నాకు నప్పగించె.

11

తన పితకుఁ సఖుండ నని
తా ననుఁ దండ్రిగ నెంచు నాతఁ డే
నను సుత నిర్విశేషత మ
నోగతి నాతని గారవింతు మా

దత్తకృతి పుత్త్రికా సమర్పణము

వినుత పితృ క్రమాగత ప
　　విత్ర చిరంతన భూరి సౌహృదం
బనుపధి నైయె విశుద్ధతర
　　మై తిర మై కర ముల్లసిల్లెడున్.

12

తనదు తండ్రికిని నాకును గల్గు చిననాటి
　　చెలికార మిందు నూల్కొలుపు తలఁపొ
తండ్రి నెచ్చెలి నౌటఁ దనకు నాయెడఁ దోఁచు
　　భక్తి భావముఁ దేట పఱుచు తలఁపొ
తనయందు నా కున్న తనయ వత్సలతకుఁ
　　నెన రీక్రియం జూపుకొనెడు తలఁపొ
కృతి దాన సుకృత సంగతి గూర్ప స్వకృతి నా
　　చేత నీ కర్పింపఁ జేయు తలఁపొ
తెలుపు నిది యెవ్వార! యని మెచ్చి దీని నాదు
కూర్మి పెంపుడు బిడ్డగాఁ గొనుచు నీకు
ముద్దు లొలికెడు నీ చిన్ని మొయిలుఁ గన్నె
నర్పణము చేసితి గ్రహింపు మయ్య! రామ!

దత్తకృతి పుత్త్రికా సమర్పణము

13

రామగిరిని జక్కు రాయబారము వాడె
రామభక్తు సరసరసన నాడె
రామ! నిన్నుఁ గూడె మా మొయిల్ కన్నె యా
ధరణి కన్య వోలె ధన్య గాదె?

14

కాళిదాసుని యక్షమేఘకావ్య కన్య
యమర భాషకుఁ దొడవుగా నలరి నట్లు
మా మొయిలుఁ గన్నె నీకృపా మహిమ వలన
నాంధ్ర భాషా విభూషయై యలరుఁ గాత.

జయపురము,
౨౨-౧౦-౩౯.

ఇట్లు,
భవద్దాసానుదాసుఁడు,
శ్రీ విక్రమదేవవర్మ.

శ్రీ

రామచంద్ర పరబ్రహ్మణే నమః.

గురుభ్యో నమః.

కృతి కన్యకా కృతజ్ఞతాభివందనములు

1

శ్రీ విష్ణు పాదాబ్జ చింతా తపస్సక్తి
నతుల రాజ్యాశ్రమ మహర్షి యై వర్తించు
శ్రీ సతీ విభు నిభ శ్రీ కృష్ణచంద్ర భూ
పాగ్రణీ సంచిత మహా తపః ఫలమునకు,

ఉత్కళాంధ్రోర్వికిని సత్కీర్తి చంద్రికల
మిన్నందు ముత్యాల మేలుకట్టు రచించు
శ్రీ వాగుమా తుల్య రేఖాంబికా గర్భ
శుక్తి జని తామూల్య ముక్తా ఫలంబునకు,

తన విభుత్వమున నత్యంత పూజ్యతఁ గాంచి
మహనీయ సర్వ సంపదలతో నలరారు

కృతి కన్యకా కృతజ్ఞ తాభివందనములు

జయపుర ప్రాజ్య రాజ్య శ్రీని గుణ యుక్తి
రంజించి పాలించు రాజర్షి చంద్రునకు,

అమరేంద్ర విభ వార్హుఁ డగు మహా రాజయ్యు
నాడంబరం బొకిం తైన లే కనిశంబు
సామాన్య సంసారి చందానఁ జరియించు
పరమ సాత్త్విక భావ భరి తానుభావునకు,

అగు నన్న తన మాట యయ్యె నంటయ కాఁగ
భావ్యర్థ భూతార్థ ఫణితు లొక్కటి సేసి
యాఱు నూ ఱైనఁ దా నాడి తప్పని నిత్య
సత్య భాషా హరిశ్చంద్ర రాజేంద్రునకు,

అన్య నృప దుర్లభ మహా వదాన్యత పేర్మి
నాంధ్ర విశ్వక ళాలయమ్ముఁ బ్రోచుచు నాంధ్ర
భారతీ ప్ర త్యేక పక్షపాతము సూపు
నాంధ్ర లోకారాధ నాధీన హృదయునకు,

కృతి కర్త రైు లస త్కృతి భర్త యై యాంధ్ర
కవితా ప్రియంభావుకత్వమ్ము వహియించి

కృతి కన్యకా కృతజ్ఞ తాభివందనములు

మహిత సాహిత్య సామ్రాజ్య లక్ష్మీ పట్ట
భద్రుఁ డై యలరు విద్వత్ప్రభూత్తంసునకు,

భారతోర్వీ సార్వభౌమ ప్రియ కుమార
కర దత్త కనక కంకణ విభూషిత హస్తు
లక్ష్మీ సరస్వతీ లలనా కటాక్ష లీ
లాలస జ్జీవ నోల్లాస ప్రశస్తు స
త్కవితా పటిమ 'నాంధ్ర కాళిదా' సనిపించు
కొన్నట్టి నా కూర్మి కన్న తండ్రిని దనదు
జయపురీ గౌర వాస్థాన కవి గాఁ గొన్న
యభిన వాదిమ విక్రమార్క భూపాలునకు,

త్రిపురాన కుల పయోధి నిశీథినీ భర్త
వినతార్తి హర్త దేవీ భాగవత కర్త
మత్పితామహుఁడు తమ్మయ రాట్కవీంద్రుండు
నిజ బాల్య మిత్రముగ నెగడు సన్మిత్రునకు,

తన మిత్రు పుత్త్రు కృతి తనయ నని వత్సలత
మనుమరాలిని నన్ను మన్నించి మే లెంచి
కడఁక ననుఁ దనదు పెంపుడు బిడ్డగాఁ గొనుచు

కృతి కన్యకా కృతజ్ఞ తాభివందనములు

నా గుణాలంకార నవ మోహనాంగునకు
నా మనోనాథునకు నా రామచంద్రునకు
నను బత్తి నర్పించి నను ధన్యఁ గావించి
సుకృతి కన్యాదాన సుకృత సంపత్తి మైఁ
దను ధన్యుఁ గావించుకొని యపూర్వ ఖ్యాతిఁ
గొనిన నా పెంపకపు జనకునకు నాయనుఁగుఁ
దాతకును దాతకును భ్రాతకును నేతకును
బూత చారిత్రున కజాత శత్రునకు స
త్కీర్తి కామునకు సత్కృతి కళా రామునకు
సుజన బంధువునకును సుగుణ సింధువునకును
సమర నిభునకును విక్రమ దేవ విభునకును,

వందనాల్ వినయ పూర్వ కృతజ్ఞతా వచో
మందార నవ పుష్ప మాలా మరంద ని
ష్యంద తుందిల రస జ్ఞేందిందిరానంద
మందిరాయిత మత్స మభినందనాలు.

2

ఆధునిక భోజ రాజైన యా విక్రమో
ర్వీ విభుండు ప్రమాథి విజయ దశమిని దనదు

కృతి కన్యకా కృతజ్ఞ తాభివందనములు

జయపురము కోటలోఁ జలువ రా కట్టడపుఁ
గొలువు కూటము లోన నలు వారఁ గొలు వుండి
చిన్ని దౌహిత్రుఁ డగు శ్రీ రామ కృష్ణ దే
వాత్మ పార్శ్వ నిషణ్ణుఁ డయి ఱెచ్చువడి చూడ
నవ రస జ్ఞుఁడు కమల నాథ రాయలు విప్పుఁ
గను చూపు గముల నే తన మెప్పులు వెలార్ప
ధృతి దివాకర మహాంతి మహాశయుని తళుక్కుఁ
దెలి చెక్కులను ముదశ్రులు జాలువాఱఁగాఁ
జెలికాని రావు జీ చిఱు నవ్వు తెలి డాలు
నలుపు మోమున వింత చెలువమ్ము దొలఁకింప
రసికుఁ డౌ నూతక్కి రామ శేషయ లస
న్ముఖ వికాసము మనో మోదమున్ వెలయింపఁ
దలిసెట్టి రామరా వెలమి మై మఱి పొంది
చిత్ర కోవిదుఁ డౌటఁ జిత్ర రూపముఁ దాల్ప
విభు వి లేఖకుఁ డైన విశ్వ నాథము మై ము
దాశ్చర్య పారవశ్యమ్ము మైఁ బులకింపఁ
గొలువు నందలి తక్కుఁ గల తజ్జ్ఞ జన మెల్ల
మేలు మే లని కడున్ మెచ్చి యౌదల లూఁప;
ఆకళా కోవిదుం డాజయపు రీశుండు

కృతి కన్యకా కృతజ్ఞ తాభివందనములు

నా తండ్రి ముఖమునఁ నాపాట లాలించి
క్రొమ్మెఱుపు వగ లాఁడి కూర్మి సంగడికాని
రాయబారపు వింత రాకడల కెద మెచ్చి
పరమ సమ్మద పూర భరి తాంతరంగుఁ డై
పౌత్రి నగు నను దత్త పుత్రిగాఁ గొను నప్పు
డానాఁటి రాజ సభ యం దుండి నా పాట
లాలించి నను మెచ్చి యరుసమ్ము గొన్నట్టి
యారాజ వంశజుల కాన్ప్రొ పోద్యోగులకు
నాస త్కవీంద్రులకు నాపండి తోత్తముల
కాపౌర జనములకు నాసభ్యులకు నెల్ల
వందనాల్...

3

తన తండ్రి యైన సీ తయ గురుని శుశ్రూషఁ
జిననాఁడె చిత్ర లేఖన కళం గడిదేఱి
ప్రథమ పఠనీయ చిత్ర గ్రంథ కర్త యై
ప్రణుతి కెక్కిన మహోపజ్ఞా సమేతునకు,

అల యజంతా గుహాదుల మాటువడి యున్న
తత భారతీయ చిత్ర కళా పునరౌన్నత్య

కృతి కన్యకా కృతజ్ఞ తాభివందనములు

సౌభాగ్య గరిమంబుఁ జాటి చెప్పెడు 'భార
తీయ చిత్ర కళా' ఖ్య మై యొప్పు పొత్తమ్ము
నా గేశ్వ రార్య్య నాంధ్ర గ్రంథ మాలకును
వెల లేని రతనంపుఁ గొలికి పూసగఁ జేసి
తెలుఁగు బిడ్డలకు జాతీయ చిత్ర క ళాభి
మానముం గొల్పు విజ్ఞాన సంపన్ను నకు,

నీతి బోధకము లై నెగడు హాస్య వ్యంగ్య
కలిత రేఖా చిత్రముల వ్రాసి పె క్కేండ్లు
బహు గతుల 'భారతీ' పత్త్రికం గై సేసి,
త ద్గత వ్యాస చిత్రము ల టుంచి క డంకఁ
దన త. రా. బొమ్మలనె మున్ను మున్న వెదకికొం
చుబలాటమునఁ గాంచి యుప్పొంగు పాఠకుల
'శీచిత్ర కోవిదుం డెట్టిఁ డో చూతమా'
యనిపించి, సక లాంధ్ర జన హృదయ ఫలకముల
నక్షరంబుగ సువ ర్ణాక్షరంబుల తోడఁ
దన పేరు చిత్రించుకొనిన ప్రతిభా ఖనికి,

నానా విధ విచిత్ర నవ చిత్ర విరచనా
చాతుర్యమునఁ జిత్ర స త్కళా కోవిదుం

కృతి కన్యకా కృతజ్ఞ తాభివందనములు

డను బిరుదు శ్రీ విక్ర మావ నీశ్వర మౌళి
వలనఁ బొందిన కళా కల నాభిరామునకు,

చిత్ర సన్యాసముం జేసియుం బ్రభు నాజ్ఞ
ప్రియ మిత్ర బాంధవ ప్రేమకుం దోడు గా
మగుడఁ గుంచియఁ గళా మధుర మోహన భావ
విలసనము లోలయఁ గన్నుల పండువుగ నన్ను
నసమాన రమ్య చిత్రాలంకృతం జేసి
నట్టి నా తండ్రి క ట్టనుఁగుఁ జెలికానికిని
జన వినుత చిత్ర లేఖన కళా నిధికి శ్రీ
తలిసెట్టి కుల కలశ జల నిధి కళా నిధికిఁ
బ్రభు భక్తి విశ్వాస భరిత సద్భావునకు
మహి తానుభావునకు మా రామ రావునకు,

వందనాల్ ...

4

పెద్ద బుఱ్ఱలు గల్గు పెద పెద్ద సభలలోఁ
దన మాటె మీఁదు గా గొనబు యుక్తులఁ జేర్చి
యెద బల్మి నాఁచికొని యెల నవ్వు లొలయించు
మాట కారి తనాన మేటి యా గడుసరికి,

కృతి కన్యకా కృతజ్ఞ తాభివందనములు

ఒకరు వోయిన దారి కొరగ కుండఁ దనంతఁ
గడు స్వతంత్రత విశృంఖల విహార మొనర్చు
సముదారతర రాజస ప్రకృతి గల్గియును
నీతి నెడ సేయని వినీతి సంపన్నునకు,

కోలారు గనులలోఁ గొను రారు జాళువా
తళుకులకు నెటె మెఱుంగులు దిద్దు నచ్చొంపు
బుద్ధి పెంపున మేలి విద్దెలకు నొడయఁడై
యసము గాంచిన కళా రసి కాగ్ర గణ్యునకు,

మరు లేచు గడుసుఁ బడమటి బాస ప్రోయాలి
కులుకుందనపు బెళ్కు మెలఁకువల మరగియును
దల్లి బాస పొలంతి దయకు దవ్వయి పోక
కొలువ నేరిచిన యనుఁగుం దెనుఁగు బిడ్డనికి,

సుకవితా తత్త్వముం జూపి పింగళి వారి
యాఁడు బిడ్డగు కైత పోఁడుములు వెలయించి
యల కళా పూర్ణోదయపు టమృత దీధితుల
మహి వెల్లి గొల్పిన విమర్శక వతంసునకు,

కృతి కన్యకా కృతజ్ఞ తాభివందనములు

శ్రీ త్రయీ తులిత సుకవి త్రయీ రచిత మై
దయివాఙ్మ తెలుఁగు లై దవ ప్రాఁ బలుకుఁ బో త్త
మెపుడుఁ బ్రాణముగఁ దా నెంచి పఠియించుకొను
గ్రాంథిక సరస్వతీ కవి తాభిమానికిని,

నాదు ననుగుం దాత నా పెంపకపుఁ దండ్రి
నాదు గురు దేవులకు నాది గురు దేవుఁ డగు
శ్రీ విక్రమ ప్రభుని దీవనలె తనదు దీ
వనలు గా నా కళా వల్లభుని మెప్పు లే
తన మెప్పులుగఁ జెప్పి నను గణ్యుఁ గా నెంచి
'సర్వ విధ నూత్నత్వ' సంపత్తి గుర్తించి
మితము ఋత మాత్మ సమ్మత మగు నిజాశయము
వ్రాసి నాకయి చాల శ్రమ వహించిన యట్టి
యతు లాంధ్ర విశ్వ వి ద్యాల యోదయ సంప
దభివృద్ధి కారకుం డగు సుపాధ్యక్షునకుఁ
గట్టమంచి సువంశ కల శాంబు నిధి సుధా
కరుఁ డైన రామలింగా రెడ్డి రాయనికి,

వందనాల్...

కృతి కన్యకా కృతజ్ఞ తాభివందనములు

5

ప్రాచ్య లిఖిత గ్రంథ భాండారమున యందు
బహు వత్సరములు దాఁ బండితుం డై యుండి
యనన్య దుష్కర మైన యాంధ్ర భాషా సేవ
గావించి విఖ్యాతి గన్న విద్వాంసునకు,

తాటాకు వ్రాఁత పొత్తపుఁ బ్రతుల గాలించి
కవి కృతము లయిన చక్కని పాఠముల నెంచి
సవిమర్శముగఁ బూర్వ కవి కృతులఁ బ్రకటించి
వాసి కెక్కిన యాంధ్ర భాషోపకారికిని,

'కడుపు తీ' పాదిగాఁ గల తియ్య నునుఁ బల్కుఁ
జిన్నారి కబ్బంపుఁ గన్నె మిన్నలఁ గాంచి
తెలుఁగు నాఁటం గలుగు దేశీయపుం గతల
సొగసుఁ గూర్పుల నేర్పు సూపిన కవీంద్రునకు,

లోకజ్ఞుఁ డుభయ భాషా కోవిదుఁడు, బహు
ద్రష్ట, సత్కవి, విమర్శకుఁడు, జాతీయ భా
షా విశేషజ్ఞుండు, సరసుండు నై వెలయు
నేకత్ర దుర్ల భా నేక గుణ శాలికిని,

కృతి కన్యకా కృతజ్ఞ తాభివందనములు

వితత యశు లైన తిరుపతి వేంక టేశ్వరుల
ప్రియ శిష్యుఁ డై ప్రాచ్య వి ద్యాలయము నందు
నిపుడు తిరుపతి వేంక టేశ్వరుల సన్నిధిని
గురు పదము గొని యున్న గురు దైవ భ క్తునకు,

'మొయిలు మెఱుఁగులఁ' గులుకు మొలక తళతళలకును
దనదు పలుకుల మెలపు తళుకు టద్దము గాఁగఁ
జదువరుల కభిరుచిం బొదలించు సుద్దులఁ
ననుఁ బెద్దగ గణించి నాకు దీవన లిడిన
పర సుగుణ పర మాణు పర్వతీకర ణాను
సంధాన చాతురీ సరసతా ధుర్యునకు,
నఖిల విద్వ త్కవి జ నాంబుజ వన ప్ర భా
కరుఁ డైన శ్రీ ప్రభాకర శాస్త్రి వర్యునకు,
వందనాల్ . . .

6

శ్రీ మ దకలంక గుణ ధామ! శ్రీ రఘురామ!
వినత రక్షక కృ పావేశ! నా హృద యేశ!
పావన భవ త్ప్రంచ మావతారం బైన
త్రైవిక్ర మాఖ్య, తారక మైన నీ రామ

కృతి కన్యకా కృతజ్ఞ తాభివందనములు

నామమ్ము, నలద శానను ద్రుంచి కడలి దరి
నీ ప్రతిష్ఠించు మానిత రామ లిం గేశు
నభిధ, నీ కుల క ర్త యగు ప్రభాకరు పేరుఁ,
దాల్చు పెద్దల నా కృతజ్ఞ తకు గుఱి చేసి
సకల విద్వ జ్జన స్తవనీయ మై నట్టి
యాత్మీయ సంకలన మమరఁ జేసిన నీ ప
వి త్ర సంఘట నైక పా త్ర చి త్ర చరి త్ర
యిట్టి దట్టి దటంచు నెన్న శక్య మె దేవ!

మా యక్క యగు 'నిందుమతి' యాది గాఁ గల్గు
కబ్బంపుఁ గన్ని యల కం టె మున్ను గ నన్ను
లో కాన వెలయించి లో కాత్ముఁ డగు నిన్నుఁ
బరిచరిం చెడు మహా భాగ్యమ్ము గలిగింప
రాజు కూఁతును మహా రాజు కూఁతును జేసి
సకల విధ నూత్న తర స మలంకృతులఁ గూర్చి
సాహితీ సామ్రాజ్య సార్వభౌముని వలన
నెలమిఁ గన్యా దాన మిప్పించుకొని నన్ను
నేలికొ న్నట్టి నీ లీలా వి శేషముల
నాకాశ వాణిచే నఖిల లోకము నందు

కృతి కన్యకా కృతజ్ఞ తాభివందనములు

నొకటఁ దత గీతికలఁ బ్రకటింపఁ జేసితివి
నామీఁద నీ కెంత ప్రేమ గలదో నాథ !

ఇట్లు నను దయఁ జూచి యేలుకొ న్నట్టి నీ
భ_క్త రక్షణ కృపా పరతంత్ర లీలలకు,

ఆకాశ గంగ వలె లోక పావని యగుచు
పుట్టఁ బుట్టువు కబ్బపుం బుట్ట వెఱ తేనె
పట్టునం దుట్టి మహిఁ దెట్టువలు గట్టు నీ
భాసమా నామల కథా సుధా లహరికిని,

నిరతమ్ము పార్వతీ పరమేశ జపిత మై
యంజనా పుత్త్రునకు నతిలోక శాశ్వత
బ్రహ్మత్వ సిద్ధి సంపాది యై సంసార
నిస్తారకం బైన నీదు నామమ్మునకు,

పరమ పావన యోగి వర హృదయ కుహరముల
దీపించు నవ రత్న దీపికా కళిక లయి
సిల నైనఁ గలికిగాఁ జేయఁగల మహిమమునఁ
బొలుచు కమ్మని దూళి పుష్పాదుల కిమ్ము లగు,

కృతి కన్యకా కృతజ్ఞ తాభివందనములు

తొలి పలుకు తుది పలుకు తెలనాగ బలుఁగంపు
నెఱి కురుల సొమ్ములకు నీ యడుగుఁదమ్ములకు,

వందనాల్ వినయ పూర్వ కృతజ్ఞతా వచో
మందార నవ పుష్ప మాలా మరంద ని
ష్యంద తుందిల రస జ్ఞేందిందిరానంద
మందిరాయిత మ త్సమభినందనాలు.

చెన్నపురి విక్రమ సం॥ ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి.	ఇట్లు సుకవి విధేయురాలు, **మొయిలుఁ గన్నియ.**

క. తా.

మఱచిపోయితి నయ్యయో ! యిట మత్కృ్యతజ్ఞతఁ దెల్పు నెడ నే
మఱితి మ త్ప్రిత కూర్మి శిష్యుల మాన్య మా యెలవర్తి రోసయ,
మఱియుఁ బుప్పా లాన్వయుఙ్ గుణ మహితు మా యానంద గజపతి,
గుఱుతు మీఱఁగ ముద్రణ క్రియకుం గడుం గడుఁ దోడుపడియును
నొఱపు వ్రాఁత ప్రతుల్ లిఖించియు నుపకరించిరి వారు, నా యీ
మఱపు మఱచి సహింప వారల మఱి మఱిఙ్ మది వేఁడెదన్.

మొ. గ.

శ్రీ

రామచంద్ర పరబ్రహ్మణే నమః.

గురుభ్యో నమః

మొయిలు రాయబారము



(తెర లో)

మరు దగ్ని జల ధూమ
    మయ మైన మొయిలు లేదఁ?
గరణ పాటవ యుక్తి
    గలుగు ప్రాణులచేత
సరగఁ బంపఁగఁ దగ్గ
    సందేశము ల వేడఁ?
దర మానె యిది యన్న
    తలఁ పేది తహతహా

మొయిలు రాయబారము

దరుణికై తనదు వా
ర్తలు గొంచుఁ బోవఁగా
విరహి యొక్కఁడు మబ్బు
వేఁడికొన్నాఁ డంట
యరుదు గా దిది చేత
నాచేతనములందుఁ
గరము దీనులు గదా
కామ పీడితులు!

స్థ ల ము.

రామగిరియందలి యొకానొక సానుప్రదేశము.
విరహాతురుఁ డైన యక్షుని ప్రవేశము.

యక్షుఁడు:—(సవ్యథముగా) అక్కటా! ఎంతకష్ట మెంత కష్టము! ఏమైనదో కదా నాప్రియురాలు?

(చింతించి)

నవనిధి పరిరక్షణము విధి యైన
నవనిధీశ్వరు కొల్వు నా కేల కలిగె?

సువిద నూరార్పఁగా నొక యరగడియ
యొక్కింత సేపు జాగొనరించినంత
జవరాలి నాకూర్మి సకియ నొక్కఁడు
జత వీడి యుండఁగా శపియించినాఁడు
కవ వాసి నాగులు జక్కవ నైతి నకట!
కత్తిపై సాముగా కలవారి కొలువు.

ఏపాటి తప్పు! దాని కింత శిక్షా?

ప్రణయ కుపిత యైన నా చిన్నారి చిలుకలకొలికి నలుకఁ దేర్చుచు, నిధి రక్షణాధికార నిర్వహణమునకై పోవలసిన వేళ కొక్కింత సే పాలసించితిని. ఎంత పని చేసితిని!

(స్మృతి నభినయించి)

ఆ 'కుటిల కటాక్ష వీక్షణము'లు, ఆ 'కోమల నూత్న కపోల రాగము', ఆ 'చటుల సముంచిత భ్రుకుటి సంవలనంబును, జూచు వేడుక' యే కదా న న్నింత చేసినది!

ఇంతకును నాచేసిన యాలస్య మొక యరగడియయే కదా! అరగడియ తప్పునకు మూఁడు వందల యఱువది రోజులు శిక్షా?

మొయిలు రాయబారము

రోజులా యివి ? ప్రతిక్షణ మహాయుగములు.

ఏమి శిక్ష ! కఠిన శిక్ష ! అతి కఠిన శిక్ష !

ప్రాణాపాయ కర మైన శిక్ష !

కుమ్ము టగ్గి పుటములో హృదయమును గుతకుతమని యుడికించు శిక్ష !

ఏమి యీ ధన నాయకుల శిక్షాస్మృతి విధాన పద్ధతులు ?

ధనావన విషయమున నియుక్తు లైన యధికారుల నేర మెంత యల్ప మైనను గఠిన శిక్షయే విధింప వలయు నఁట !

అందును నా నేరము ప్రియానిమిత్తక మగుటచేఁ బ్రియా వియోగ రూప మైన శిక్షయే నా కుచిత మైన దఁట !

కోమటిరాచఱికము !

ఔరా ! ఈ కుబేరులకుఁ జతుర్విధ పురుషార్థములలో నర్థమే పరమ పురుషార్థము గదా !

అయ్యో ! రాజరాజా ! నీవెంత దయా విహీనుఁడ వైతివి ?

నే నపరాధినే ; నన్ను శిక్షింప వచ్చును. కాని ;

ఆ యనపరాధినికి—ఆ విరహ భీరువునకు— ఆ కుసుమ కోమలికి—ఆ యబలకు— నిష్కారణముగా శిక్ష విధించి నట్లయినదే! ఇ దేటి న్యాయము?

ఇంతకును నిన్ననవలసిన పని యే మున్నది?

త్రాచుం బాముసు మెడం జుట్టుకొన్నట్టు లని యెఱింగియు నీ ధన రక్షణాధికార వృత్తిని బ్రవేశించుట నాదే తప్పు.

దాననే కదా శాప గ్రస్తుండనై నా దైవత మహిమ మస్తమించి నా ప్రేయసి నెడంబాసి యీ కొండ కోనలలోం బడి యుండవలసి వచ్చినది!

(కలయం బరికించి చూచి)

ఆహా! ఈరసాధర మెంత పవిత్ర రమణీయముగా నున్నది!

శ్రీరామ పాద రాజీవ రేఖా చిహ్ని
తమ్ములై యలరు నెత్తముల గములు

మొయిలు రాయబారము

సీతా మహాదేవి చిలుబంతి పసుపు నీ
రాడు పావన పంకజాకరములు
పలుపు దట్టపు నీడ పట్లు గల్పించుచుం
జెన్ను మీఱెడు సురపొన్న చెట్లు
ఎండ వేఁడిమి సోఁక కుండఁ జల్వలు నించు
నతి మనోహర గుహాభ్యంతరములు

గలిగి కడుఁ బవిత్రమ్ము లై కనుల విందు
సలుపు నీ రామగిరి వరాశ్రమములందు
నుండు మని పంచి యక్షేశ్వరుండు నాకుఁ
గీడులోఁ గొంత మేలు గల్గించినాఁడు.

శ్రీజానకీ రామ సంచార భాగ్యమునకు నోఁచిన యీ గట్టు రాయని యందు వసించుటచే నా పుట్టువు పరమ పావన మైనది గదా !

(చింతించి)

నా శాప కాలమున నేఁటి కెన్నాళ్లు గడచి యుండునో ?

(లెక్కించుటకై చే యెత్తి)

ఔరా! నా ముంజేతి బంగారు రతనాల కడియము జాఱి పోయినదే! పోనీ;

అయ్యో! నే నెంత చిక్కి పోయితిని!

ఈ యెడఁబాటుఁ గార్చిచ్చులోఁ బడి మలమల మాఁడు చున్న నాకుఁ బ్రాణాలు దక్కుటయే వింత గాని చిక్కి పోవు టొక వింతా?

(వ్రేళ్లపై లెక్కించుట నభినయించి)

కార్తిక శుద్ధైకాదశి నాఁడు నే నిందులకు వచ్చితిని. నేఁడు— ఆషాఢ శుద్ధ పాడ్యమి;

ఈ యేకాదశి కెనిమిది మాసములు గడచును.

అవురవురా! నే నెంత కఠినాత్ముఁడను!

క్షణకాలము నాప్రేయసి నెడఁబాసి యుండఁజాలని నేను- ఎంత కాలము గడపితిని!

ఆషాఢము గదా యిది! శ్రావణము దాదా పగుచున్న దే! కట కటా! ప్రాణేశ్వరీ! కాదంబినీ మేదు రాంబర మైన

మొయిలు రాయబారము

యీశ్రావణ మాసము నీకు దుస్తరము— అతి దుస్తరము ;
నీ వేమై పోదువో కదా! ఏమి సేయుదును ?

ఎట్లయినను నా కుశలవార్తను బంపి నా ప్రియురాలి జీవి
తము నిలుపుకొన వలసి యున్నది.

నాఁడు శ్రీరామునకుఁ బావనివోలె నా కట్టి రాయబారి
యెట్లు లభించును ?

(అటు నిటు నడచి చూచి)

ఆహా! అది యేమి ? ఆ చటిెయం గోరాడు చున్న కొమ్ము
టేనుఁగా ? కనుల విం దగుచున్న దే!

(నిదానించి చూచి)

కాదు ; కాదు. మేఘము ! మేఘము !

అయ్యో! మేఘోదయ మైనదే!

{ నివ్వెఱపడి, మొయిలు కట్టెదుర నెట్టకేలకు నిలిచి
కన్నీళ్ల గ్రుక్కికొనుచుఁ జిరకాలము చింతించును. }

అక్కటా! ఈ మేఘమును జూచిన సుఖులకే తహతహ వొడమును గదా! విరహి జనముల మాట చెప్ప వలయునా? ఎట్టి కష్ట కాలము వచ్చినది!

(విరహోన్మాద పరవశుఁడై)

కానీ; ఈ మొయిలు రాయని చేతనే నా జీవితేశ్వరికి మత్కుశల మయ మైన రాయబార మంపెదఁ గాక!

(కొండమల్లియ క్రొవ్విరులతో మేఘున కర్ఘ్య మొసఁగి)

స్వాగతమ్ము! విరహి జాయా ప్రియానుసం
ధాన చాతురీ నిధాన! నీకు;
స్వాగతమ్ము! దాతృ సార్వభౌమా! నీకు;
జలద వర్య! నీకు స్వాగతమ్ము!

మొయిలు రాయబారము

(ప్రాంజలియై సరాగ లయాభినయముగా)

క్రొమ్మెఱుపు వగలాఁడి
కూర్మి సంగడి కాఁడ!
క్రొమ్మొయిలు తేఁడ! గయి
కొమ్ము నా విన్నపము;
నెమ్మి జీవన మిచ్చి
నిఖిల లోకమ్ములన్
సమ్మోదమునఁ దేల్చు
సారస్యము గలాఁడ!
క్రొమ్మెఱుపు...

మొయిలు రాయబారము

1

భువనైక విఖ్యాత
పుష్కలావర్తక
ప్రవిమలాన్వయమందుఁ
బ్రభవించితివి నీవు
ఆ మహేంద్రునకు నె
య్యపు బంట వైనావు
కామరూపుఁడవు లో
కముఁ దన్ను నెఱిఁదాత
వీ నీ మహాత్మ్య
మెఱిఁగియే విధి చెడ్డి
నే నింతి నెడఁబాసి
నీ కర్థి నయినాఁడ ;
సఫల మైనను వేఁడఁ
జన దల్పునిం జేరి
విఫల మైనను ఘనుఁ
వేఁడు టెంతయు లెస్స.

క్రొమ్మెఱుపు...

2

పరితప్తులకు నెల్ల
శరణంబ వగు దీవు
తరుణీ వియోగ సం
తాప తప్తుఁడ నేను
ధననాథు నల్కమై
ద వైవ్వన నాకల్కి
కనఘు ! నా సందేశ
మందఁ జేయఁ గదయ్య !
వెలి పూవుఁ దోఁటలో
వెలయు క్రొన్నెల తాల్పు
తల నున్న జాబిల్లి
వెలఁది వెన్నెలలచే
నలరు మేడల తోడి
య దేశ వాస మా
నలకకుఁ నీ విప్పు
డరుగఁగా వలె నన్న !

క్రొమ్మెఱుపు...

3

గగనవీథిని నీవు
గనవచ్చి నంత నే
మగలు వచ్చెద రంచు
మిగుల సంబర మంది
తగిలి పాంథాంగనల్
సొగసు ముంగురులఁ బై
కెగఁ ద్రోసి కొనుచు ని
న్నెలమిఁ జూచెద రయ్య !
జలద ! కన్నుల విందు
సలుపు నీ వే తేర
వలపు లాఁడిని బాసి
నిలుచునా యెవఁ డైనఁ,
దల యమ్ముకొని యస్వ
తంత్ర వృత్తిని జిక్కి
పలవించు నావంటి
భాగ్యహీనుఁడు దక్క ?

క్రొమ్మెఱుపు...

4

జలధరా! మామంచి
శకునమ్ము లివె: గాలి
యలనల్ల ననుకూల
మై నిన్నుఁ బురికొల్పు,
నీ వామ పార్శ్వమ్న
నిలిచి పెల్లుప్పొంగి
యీ వాన కోయిలయు
నిం పార నెలిఁగించు;
నను వత్సరమును గ
ర్భాధాన సంపత్తి
ననుభవించుచు నున్న
యలవాటుచే, బారు
బారులై, మింటఁ గ
న్పండు వౌ నినుఁ బ్రీతిఁ
జేరి బెగ్గురు లిఁకఁ
సేవింపఁగల వన్న!

క్రొమ్మెఱుపు...

5

మిగులు శాప దినాలు
మొగిని లెక్కిడికొంచు
దిగులుమైఁ బ్రాణాలు
బిగఁ బట్టుకొని మేను
సగమై బ్రదికి యున్న
సాధ్వి, నీ వదినె, నా
వగలాఁడి నచటఁ ద
ప్పక చూచెదవు నీవు ;
వలపుఁ దేనియకుఁ దా
వల మూట బరువెక్కి
కలఁగించు నెడఁబాటు
గాలి సోఁకిన యంత
నిల రాలిపోవు చె
ల్వాల జీవితపుఁ బూవు
లలి నాస యన్ తొడిమ
బలిమి నిల్పుఁ గదన్న !

క్రొమ్మెఱుపు...

6

నేల నేలరఁటులఁ

నిండార మొలపించి

చాలఁ బైరులు పండు

జాడలఁ సూచించి

చెవుల పండువు సేయు

చిన్నారి నీ యురుము

రవళి విన్నంత నే

రాయంచ బలఁగమ్ము

మానసమ్మును జేరు

మాన సౌత్సుక్యమ్మఁ

బూని యా కైలాస

మును జేరు నందాఁకఁ

దమ్మి లేనునుఁ దూండ్ల

దారి బత్తెముఁ గొంచు

నెమ్మిమై విను వీది

నీకుఁ దోడగు నన్న!

క్రొమ్మెఱపు...

7

జనవంద్య రఘురామ
చరణాబ్జ చిహ్నముల్
గను విందు గొలుపు మే
ఖల లందు ధరియించి
యలరు చున్నతుని నీ
యచలేంద్రు నీ కూర్మి
చెలికానిఁ గౌఁగిటం
జేర్చి వీడ్కొను మయ్య!
కాలు కాలున నిన్నుఁ
గలసి కొన్నపు డెల్ల
భూరి విరహార్తి మెయిఁ
బొరిఁ బొరిం బొడ తెంచు
వెచ్చ నౌ బాష్పమ్ము
విడుచుచుఁ నీ మీఁది
యచ్చపుం గూర్మి నీ
యద్రిరాజు వెలార్చు.

క్రొమ్మెఱుపు...

8

అలపు గొన్నపు డెల్ల
నందందు శ్రమ వాపి
యలరించు విడిదిప
ట్లయిన కొండలు గల్గి
యెడ నెడం గృశియించు
నెడలఁ జుల్కని నీరు
గడుపారఁ గ్రోలఁ జా
ప్పడిన యేఱులు గల్గి
పై నమ్మునకు నర్హ
మైన చక్కని దారిఁ
బూని నే వినిపింతు
మునుమున్న విను మన్న !
చెవులకుం గడు విందు
సేయు నా సందేశ
మవల నిం పెసలార
నాలింపఁ గల వయ్య !

క్రొమ్మెఱుపు...

19

ముగ్ధ సిద్ధాంగనలు

9

గాలి యీ యద్రి శృం
　　గముఁ గొంచుఁ జనెడుఁ గాఁ
బోలు నంచును భీతి
　　ముగ్ధ సిద్ధాంగనల్
వదనముల్ పై కెత్తి
　　చదల నే గెడు నిన్ను
బెదరుఁ జూపుల శంక
　　గదురఁ గన్గొను చుండ
సరసైక నిచుల మీా
　　స్థాన మ్మెడలి త్రోవ
నరిది దిఙ్నాగోరు
　　హస్తావలేపముల్
దప్పించుకొనుచు ను
　　త్తరదిశా ముఖముగా
గుప్పునఁ మింటికి నె
　　గురు మయ్య! జీమూత!
　　　　క్రొ మ్మెఱుపు...

10

అరిది రత్నాల చా
యల కూడికయుఁ బోలెఁ
గర మింపు నింపుచుం
గనుల పండువు సేయు
హరి చాప ఖండ మ
ల్లదిగో కట్టెదురనే
పొరిఁ బుట్ట కొన నుండి
పుట్టు చున్న దికంటె
నీలాల జిగి నేలు
నెమ్మేను గల నీవు
చాల వెల్గెదు దీని
సంగతిఁ జలవాహ!
నీలాలకపు మౌళి
నెమిలి పించెముఁ దాల్చి
లీలమై వెలుఁగు గో
పాల కృష్ణుఁడు వోలె.

క్రొమ్మెఱుపు...

11

తమ సేద్యమునకు స
త్ఫలదాత వని నిన్నుఁ
బ్రమదమ్ము వెల్లిగొనఁ
బల్లె ముద్దియ లెల్లఁ
గప్పురు నెఱిబొమల
త్రిప్పు లెఱుఁగని ముగుద
విప్పుఁగను దోయిళుల
తెప్ప లార్పక క్రోలఁ
జెలువారు మాల మను
క్షేత్రరాజము నెక్కి
వలపార నట దుక్కి
పద నొందవఁగాఁ గురిసి
మలఁగి యొక్కింత పడ
మర కేగి లఘుగతిం
దల యెత్తి మగుడ ను
త్తరముగాఁ జను మన్న !

క్రొమ్మెఱుపు...

12

జడి వానఁ గార్చిచ్చుఁ
　　　జల్లార్చి వన హాని
నుడుపుచుం గాపాడు
　　　నుపకారి వని యెంచి
కడు దారి బడలికం
　　　గన్న నీ దల మీఁద
నిడికొంచు గారవిం
　　　చెడు నామ్రకూటాద్రి
చెలికాఁడు తన యండఁ
　　　జేర వచ్చిన నాఁడు
తొలి పొందినట్టి మేల్
　　　దలఁచి యల్పుం డైనఁ
బిలిచి చేకొనుఁ గాని
　　　పెడ మొగం బిడఁ బోఁడు
ఇల నట్టి యున్నతుని
　　　నీకఁ జెప్పఁగా నేల ?

క్రొమ్మెఱపు...

13

నలు వలంకుల యందుఁ
బలుకఁ బొఱిన పండ్ల
గొలలచేఁ దెలుపారు
కొండ మామిళు లుండఁ
దల మీఁద జడవోలె
నలుపారు నీ వుండఁ
గెలఁకులం దెలుపు నొ
దల మీఁద నలుపు నై
తనరు నకొండ న
ల్ల ని చూచుకము తోడి
మనుచేడె తెలి గుబ్బ
చను వోలె నవ్వేళ
విను వీది విహరించు
విబుధ దంపతులకుం
గనుల పండువు గాఁగఁ
గనుపట్టెదుం జుమ్మ!

క్రొమ్మెఱుపు...

14

వలపారఁ జెంచు జ
వ్వనులు క్రీడలఁ దేలు
నలరు టీరములతో
నలరు న మ్మల యందు
నిలిచి యొక్కింత సే
పల పార్చికొని వేగ
వెలలి వర్షించి య
వ్వలి దారి వడి దాఁటి
పెను తాల విషమ మా
వింధ్య పాదమునందుఁ
బెనఁగు లాడెడు రేవఁ
బ్రీతిఁ జూచెద వయ్య!
ఘన హ_స్తి మేన రే
కలు రేకలుగఁ దీరి
చిన యట్టి తెలి బూది
సింగారముం బోలె.

క్రొమ్మెఱుపు...

15

మును వాంత వృష్టివై
మొనసి యయ్యెడ తిక్త
వన హస్తి మద ఝరీ
వాసిత మ్మయి యొప్పి
నే రేటి యీరాల
నిలిచి పాఱుచు నున్న
యా రేవ నీ రాని
యరుగు మయ్య! పయోద!
చాల నంతస్సార
సము పేతుఁ డగు నిన్ను
గాలియుం గదలింపఁ
గాఁ జాలదు సుమన్న!
కరము రిక్తుం డెందుఁ
గడుఁ జుల్కఁదన మొందుఁ
బరిపూర్ణుఁ డిల గౌర
వమ్ము గాంచుఁ గదయ్య!

క్రొమ్మెఱుపు...

16

అపుడ యర మొలకలగు
నకరువులఁ బాలాశ
కపిశ వర్ణము లయిన
కడిమి పూవులఁ దినుచుఁ
దోలు దోలుతఁ గసెములను
మొలచు మొగ్గల తోడ
నలరు నేల యరంటి
పిలకలను గొఱుకుచును
గాలి బీఁటలు వడిన
కానలను బుగులుకొను
నేల నెత్తావులను
నెమ్మిమెయి మూర్కొనుచుఁ
జినచిన్న క్రొమ్మించుఁ
జినుకులం జినుకు నీ
చను త్రోవ సూచించు
సారంగ యూథమ్ము.

క్రొమ్మెఱుపు..

వానకోయిలలు

17

వాన చినుకులు క్రిందఁ
బడకుండ నెడ మ్రింగు
వాన కోయిలల నె
వ్వాలను సూచుచు మెచ్చి
బారు బారులుగ నే
ర్పడుచు పె న్వాను దారిఁ
గేరు బెగ్గురుల లె
క్కించి చూపుచు వేడ్క
విహరించు సిద్ధు ల
వ్వేళ నీ వులుమఁగా
సహచరీ మంజుల
స్తన మంజరీ ద త్త
సహసా పరిరంభ
సౌఖ్య సంపద నొంది
రహిని నీ యెడల గా
రవము సూపెద రయ్య!
క్రొమ్మెఱుపు...

18

చెలికాఁడ ! నాకు నై
చెచ్చెరం బోవఁగాఁ
దలఁచి నీ వెంతగాఁ
దత్తరం పడుచున్నఁ
దెలి కన్గొనల ముద
శ్రులు జాలుకొన నెమ్ము
లెలమి స్వాగతపుఁ గే
కల ని న్నెదురుకోఁగఁ
గొండ మల్లియ పూల
క్రొత్తావు లెగఁజిమ్ము
కొండ కొండను నీకుఁ
గొంత జాగగుఁ జుమ్ము
నిండుఁ గూరిమిని నా
నెమిళులఁ వీడ్కొంచు
వెండియుఁ నాకు నై
వేగ మేగఁ గదన్న !

క్రొమ్మెఱుపు...

స్వగతపు గీతలం

గ్రామ్యములు రాయని

నెమరువేసు

నెమల్లి

19

మొనలు విప్పారు క్రొ
మ్మొగలి పొట్టలఁ దెల్లఁ
దన మూను నుద్యాన
వనుల కంచెలు గల్గి
గ్రామ్య పక్షులు గూండ్లు
గట్టు సందడులచే
రమ్యమ్ము లైనట్టి
రచ్చ ప్రాఁకులు గల్గి
యాఁపఁ బండిన పండ్ల
నలరి కారొ్కనుచున్న
నేరళ్లుఁ గొన్నాళ్లు
నిలుచు నంచలు గల్గి
జలద! నీ వట సన ద
శార్ణ దేశము వింత
చెలువమ్ము దాల్చి క
న్నుల పండు వగుఁ జుమ్మ!

క్రొమ్మెఱపు...

20

పృథివి న ల్దెసలందు
విదిశ నా నెంతయుం
బ్రథిత యా తద్దేశ
రాజధానికిని నీ
వరిగి తోడ్తోడనే
యచటఁ గాముకతకుం
బరిపూర్ణ మైనట్టి
ఫలముఁ బొందుదు వయ్య!
యొలమిఁ దీరము చెంత
నింపార సుఖముచుం
జెలువంపు బొమ ముడిం
జెలఁగు మోముం బోలెఁ
జల దూర్మి రేఖలక
సలలితం బయి యొప్పు
నల వేత్రవతి స్వాదు
జలముఁ గ్రోలుదు వన్న!

క్రొమ్మెఱుపు...

21

జలద! యాప్రాంత నీ
చైరాఖ్య గిరి మీఁద
నలపాటి వసియింపు
మప్పర్వతము నీదు
కలయికం బుష్పించు
కడిమి మ్రాఁకులచేతఁ
బులకించినదివోలెఁ
బొలుపారెడుం జూవె
వెలయాండ్ర రతి కేళి
వలపుల౯ వెదచల్లు
లలిత విపులోజ్జ్వల శి
లాగృహావళులచే
నలరు నమ్మల నాగ
రుల గాఢ తిమిరంపు
టెల జవ్వనముల పెం
పెఱుఁగఁ జెప్పెడుఁ జుమ్మ.

క్రొమ్మెఱుపు...

22

అట సేదదేఱె విత
తాటవీ నిమ్నగా
తటములం బొడము ను
ద్యాన వాటికలలోఁ
బొలుపారు నడవి లే
మొల్ల మొగ్గల చాలుఁ
దొలి నీటి చిన్కులం
దొప్పఁ దోఁచుచు సారెఁ
జిందు చెక్కిళ్ల క్రొం
జెమరు వోఁ దుడువఁగాఁ
గంది వాడెడు పీను
గల్వ పూవులతోడ
విలసిల్లు పుష్ప లా
వికల మోముల కందు
బలు చాయ నొసఁగి క్షణ
పరిచితిం గని పొమ్ము.

క్రొమ్మెఱుపు...

పుష్పలావికలు

23

జలవహా! యుత్తరా
శకును బోయెదు నీకు
నల త్రోవ కొంత చు
ట్టైన నయ్యెడుఁ గాని
యిల వాసి గను నుజ్జ
యిని సౌధములయందుఁ
గల సొంపు లరయకే
కడచి పోవకు మయ్య!
తళుకు తళుక్కనఁ దటి
ద్దామముల్ మెఱయించి
బెళుకు కారు చూపులం
బెదరు నవ్వీటి నె
చ్చెలుల లోలేక్షణ
శ్రీలతోడం గ్రీడ
సలుప వేనియు నీదు
జన్మంబ దేలన్న!

క్రొమ్మెఱపు...

24

అలల సందడులచే
నం దంద యొలిఁగించు
పులుఁగు చాలను మేలి
మొలనూలు ధరియించి
సొల పారఁ గడు లోఁతు
సుడి పొక్కిలి వెలార్చి
సులలిత గతి స్ఖలిత
సుభగమ్ముగాఁ దారి
యొలమి నా దారి నీ
కెదు రైన నిర్వింధ్యఁ
గలసి యుజ్జ్వల రసా
కలితుండ వగు మయ్య !
వెలఁది మిన్నలకు స్వ
ప్రియుల పట్టునను నె
వ్వలపుఁ జెయ్వులె తొంటి
ప్రణయోక్తులు గ దన్న !

క్రొమ్మెఱుపు...

25

అటఁ ద నూదక వేణి
యగు సింధు నది మహా
తటములఁ విలసిల్లు
తరు సంతతుల నుండి
యెండి పైపై రాలు
పండు టాకుల చేతఁ
బాండు వర్ణము కల్గిఁ
బాలిపోయి త నంతఁ
బ్రభ దక్కు నీ యెడం
బాటు ప్రేటున స్రుక్కు
సుభగ ! నీ సౌభాగ్య
విభవంబు వెలయించు
నెటు లయ్యది కృశత్వ
మెడలి యుప్పొంగునో
యటు లీవు గావించు
టది నీకు విధి సూవె.

క్రొమ్మెఱుపు...

26

ఉదయనుని కత లెఱిఁగి
              యున్న యా యా యూళ్ల
ముదుసళ్ల తోడ నా
              ప్పా నవంతికిం బోయి
భూ వలయ పుర మణీ
              ముకుట మై తగు నల్ల
శ్రీ విశాల విశాలఁ
              జేరఁగాఁ బోవయ్య !
బలు పున్నెపు ఫలాల
              పస దఱిఁగి రస కొఱఁగు
నల వేల్పు వీటి పు
              ణ్యాలు పుణ్య శేషంపు
ఫల మనుభవించుటకు
              నిలకుఁ దెచ్చిన కాంతి
కలి త్రైక వర నాక
              ఖండ మన నది యొప్పు.

క్రొమ్మెఱపు. . .

27

లలిత విస్ఫుట మదా
కలిత సారస పఙ్క్తి
కల కూజితమ్ములం
గడలఁ జిమ్ముచుఁ జక్క
విరియు నెత్తమ్మి క్రొ
వ్విరుల పుప్పొళ్ళలోఁ
బొరలాడి యాడి తా
వుల బుగులొ్కనుచు నం
దంగానుకూల మై
హరియించు నవ్వేటి
యంగనా మణుల యా
యత ర తాయాసమ్ముఁ
బ్రార్థనా చటు కారుఁ
డగు ప్రియుండును బోలె
నర్థి వేఁబోక శి
ప్రాపగా పవనమ్ము.

క్రొమ్మెఱుపు...

28

ఉద్యుక్తి హరియించె
నుదయనుం డిచ్చోటఁ
బ్రద్యోత నృపతనూ
భవను వాసవదత్తఁ
జెన్నారె నిచట నా
క్షితి పాల కుల మౌళి
చిన్ని బంగరు తాటి
చెట్ల తోఁపుల కాన
మ త్తెక్కి కట్టుఁ గం
బముఁ బెల్లగిలఁ జేసి
హత్తి నలగిరి కలఁగి
యచ్చోటఁ జెలరేఁగె
నని చెప్పు చాగంతు
లయి నట్టి చుట్టాల
ననయమ్ముఁ ద దభిజ్ఞు
లలరింతు రవ్వీట.

క్రొమ్మెఱుపు...

29

కిటికీల వెలువాఱు
కేశ సంస్కార సం
ఘటిత ధూపమ్ములం
గాయమ్ము బలు పెక్క
హిత బంధు వని ప్రీతి
గృహ మయూర చయమ్ము
ప్రతత లాస్యోపహా
రముల నర్పింపఁగా
లలి తాంగనా పాద
లాక్షాంకితమ్ము లై
యలరుఁ దావుల నొప్పు
హర్మ్య రాజము లందు
నిలిచి తత్పుర లక్ష్మి
నెమ్మిమైఁ గనుఁ గొంచు
జలవాహ! యటఁ బథి
శ్రమము వీడ్కొను మయ్య!
క్రొమ్మెఱుపు...

30

తమ సామి గళకాంతిఁ
దనరు దీ వని యెంచి
ప్రమథు లాదృతి నిన్నుఁ
బరికించి చూడఁగా
జల కేళులం దేలు
జవరాండ్ర నెమ్మేని
కలపమ్ములను మేలి
కలువ పూ పుప్పొళ్ల
వలచు చుండెడు గంధ
వతి మారుతములు పైఁ
బొలసి తూఁగాడు తీఁ
గలతోఁడి పూఁదోఁట
గల లోక గురు కాళి
కా మనోహరు పుణ్య
నిలయమ్మునకు నందు
నీవు తప్పక పొమ్ము.

క్రొమ్మెఱుపు...

31

అతి పూజ్య మగు నమ్మ
హాకాళమునకు నీ
వితర వేళ నొకప్పు
డేగి యుండుదు వేని
నినుఁ డస్త శిఖరి మా
టున కేగు నందాఁకఁ
గని పెట్టుకొని యుండఁ
గా వలెం జు మ్మయ్య !
యటుఁ జండికేశ సం
ధ్యార్చనా మహనీయ
పటహ వాద్య క్రియం
బచరించుచును నీదు
శ్రీకరామంద్ర గ
ర్జిత విరావములకుం
బ్రాకట మ్మగు మహా
ఫల మొందఁ గల వన్న !

క్రొమ్మెఱుపు...

32

లలిత పాద న్యాస
మ్ముల మేఖలలు మ్రోయ
లలి వీచు తెలి చామ
రల పిడులపై హ_స్త
వల యాగ్ర మణి కాంతు
లొలయఁగా భవు మ్రోల
నెలమి నాడుచును జే
రలఁత మై వసివాడు
వెలయాంద్రు గోటి గం
టుల కింపు నింపు నీ
తొలి నీటి చిన్కు_లం
దోఁగి ని న్నెద మెచ్చి
నిలు వెల్ల నీ మీఁద
నిగిడింతురు సుమయ్య!
యళి మాలి కాయత క
టాక్ష మాలిక లందు.

క్రొమ్మెఱుపు...

13 మహానటుఁడు

33

అట మహా నటు తాండ
వారంభ వేళ వి
స్ఫుటి తాభినవ జపా
పుష్ప సన్నిభ మైన
కడ సంజ కెంజాయఁ
గలయంగ ధరియించి
పొడ వైన భుజ వనం
బును జుట్టుకొని యుండి
భయ మేది గట్టు రా
పట్టి నిశ్చల శాంత
నయన గాై నీ బత్తి
నలి మెచ్చి చూడఁగా
నచ్చోటఁ దీర్పుము గ
జాసుర ద్వేషికిం
బచ్చి యేనిక తోలు
పైని గల్గెడు కోర్కి.

క్రొమ్మెఱుపు...

34

ననవిల్తు కోల్తలన్
నడిరే ప్రియుల యిండ్ల
కనురక్తిఁ జను చుండు
నభిసారికల కందుఁ
దను సూచి భేదింపఁ
దగు చిమ్మ చీఁకట్లఁ
గను చూపు గముల నరి
కట్టు రాదారిలోఁ
గనకంపు నికష రే
ఖలను జో కయి వీఁకఁ
దనరు క్రొమ్మెఱుపులం
దారిఁ జూపఁగ దయ్య !
పెను వాన నుఱుములన్
బెదరింపఁ బోకుమీ
యనుఁగు నెచ్చెలి ! వార
లతి భీరువులు సుమ్మ.

క్రొమ్మెఱుపు...

35

మెఱసి మెఱసియుఁ జొక్కి
మొయి నక్కిపయి వ్రాలు
మెఱుఁగు టిల్లాలితో
మేఘ! యారే యెల్లఁ
దవిలి కూర్కెడు కపో
తముల కిమ్మగు నొక్క
భవనమ్ము పైకప్పు
పయి నిమ్ములం బుచ్చి
యరుణుండు తొలి దిక్కు
నందుఁ దోఁచిన యంత
మరల సత్వర గతిం
బైన మై పోవయ్య!
మొనసి మిత్రుల కార్య
ములఁ దీర్ప దొరఁకొన్న
ఘనులు జాగొనరింపఁ
గాఁ జాలరు సుమన్న!
క్రొమ్మెఱపు...

36

అలుగు ఖండిత నాయి
కల కన్నుఁ గొలుకులం
దొలఁకాడు కన్నీరు
దుడిచి వల్లభులు నె
వ్వాల పార నోదార్ప
వలతు ర త్తఱిఁ గాన
జల జాప్త సృతి కడ్డు
సనకుమీ జలవాహా !
నలిని రాజీ వాన
నము నుండి ముత్తెంపుఁ
దెలి మంచుఁ గన్నీరు
దొలఁగింప ననురక్తి
యొలరారఁ దోఁచు న
య్యిను కరమ్ముల కడ్డు
గలిగింప నాతండు
కర మల్గెడుం జుమ్మ.

క్రొమ్మెఱపు...

37

అవల గంభీ రాఖ్య
నలరారు నొక యేఱు
దవులు నీ దారిలో
దాని తేటగు నీటఁ
దగ వినిర్మల హ్రదం
తరమునం బోలె నీ
సొగసు నీడయు నైనఁ
జొరక తప్పదు గానఁ
దెలి కల్వ పూల తే
కుల సొంపు నింపుచుం
దళుకు తళుక్కనఁ బైకి
దాఁటు బేడిస మీల
బెళుకుఁ జూపుల నిన్నుఁ
బ్రీతిఁ జూచెడు దాని
వలపు దిట్టతనాన
వమ్ము సేయకు మయ్యా!

క్రొమ్మెఱుపు...

38

దరిపియుఁ దెడలి జాఱఁ
దన కేల నొక్కింత
పొరిఁ బట్టుకొని యున్న
కరణిఁ బ్రబ్బలి కొమ్మ
నొరసి యున్నట్టి త
ద్వార విసీ లోదకాం
బరముఁ హరించి పై
పై వ్రేలి తూఁగాడు
సర సాగ్రణికి నీకు
సఖుఁడ! పై నమ్ము దు
ష్కరముగా నత్తఱిం
గనుపట్టెడుం జూవె
చవి యొఱంగిన యట్టి
సరసుఁ డెవ్వం డైన
వివృతోరు జఘనుఁ దా
విడిచి పోవఁ గలాఁడె?

క్రొమ్మెఱుపు...

39

నీ వానలం దోఁగు
నేలఁ బె ల్లుబుకు నె
త్తావులం గొని ఘ్రాణ
తర్పణ మ్మయి యొప్పి
నిజ నాసికా రంధ్ర
నినద రమ్యమ్ముగా
గజ బృంద మెగఁ బీల్పఁ
గా మంద మంద మై
యడవి మేడుల నెల్ల
నారఁ బండించుచుం
గడు నింపు నింపు చుం
డెడు శీత లానిలం
బల దేవగిరిఁ జేర
నరుగు చుండెడు నీకు
నలపు దీఱఁగ నప్పు
డల్ల నల్లన వీచు.

క్రొమ్మెఱుపు...

40

నిరతమ్ము నా దేవ
గిరి మీఁద నివసించు
పురహ రాత్మజు శ క్తి
ధరునిఁ బూమొగుల వై
కొలిచి మందాకినీ
జల కణార్ద్రిమ్ము లా
నలరు సోనలఁ దాన
మాడింపఁ గద వయ్య !
భువ నైక హిత బుద్ధిఁ
బురహూత వాహినీ
నివహ రక్షార్థ మై
నిటల లోచనుఁ డగ్ని
మొగము నం దిడి నట్టి
యగణి తాత్యాదిత్య
మగు తేజమే చుమీ
యమ్మహా పురుషుండు.

క్రొమ్మెఱుపు...

41

పలు వన్నె జోతిరే
　　　　　　కల చుట్లతోఁ గూడి
పొలుపారు నే నెమిలి
　　　　　　పురి కన్ను ప ట్టూడి
యిల రాలఁ గొడుకుపైఁ
　　　　　　గల ప్రేముడిని దానిఁ
గలువ ఱే కిడు చెవిం
　　　　　　గయి సేయు నా గౌరి
నెల తాల్పు శిరసు వె
　　　　　　న్నెలలచే నెంతయుం
దెలుపారు కన్నుఁ గొ
　　　　　　ల్కులతోడి గుహుని య
ప్పాలుఁగుఁ ద త్తడి నవల
　　　　　　మల గవుల మఱు మ్రోఁత
లలమ బి ట్టుఱుమి గొం
　　　　　　డిలికిఁ దార్పఁ గ దన్న !

క్రొమ్మెఱుపు...

42

శర సూతి నటు గొల్చి
జల బిందువులచేతఁ
గరము వీణియల తీఁ
గలు నాను నను భీతిఁ
బొరసి సిద్ధ ద్వంద్వ
ములు నీకు నెడ గాఁగఁ
ద్వరఁ దొలంగఁగ వారి
ధర ! కొంత ద వ్వేగి
వహ దాపగా మూర్తి
వర రంతి దేవేశ
బహుగ వాలంభ సం
భవ వినిర్మల కీర్తి
రహిని నొప్పారు చ
ర్మణ్వతీ నది నెదఁ
బహుమతించుచు దాని
పైని వ్రేలఁగదయ్య!

క్రొమ్మెఱుపు...

43

అల కృష్ణు మై చాయ
నపహరించెడు నీవు
జలములం గ్రోలు ని
చ్చను దానిపై వ్రాల
వితత మయ్యెను దూర
విలసిత మ్మగుటచే
నతి సూక్ష్మ గతిఁ దోఁచు
నయ్యేటి పెను వెల్లి
దిగువఁ గ్రిఁ జూడ్కులం
దిలకించు చున్నట్టి
గగన చారుల కందుఁ
గనుపట్టెడుం జూవె
నెర వైన మ ధ్యేంద్ర
నీల రత్నము తోడి
ధర యొంటి పేట ము
త్యాల హారము వోలె.

క్రొమ్మెఱుపు...

44

జలద ! యన్నది దాఁటి
చనఁ జనగ దారిలో
విలసిత భ్రూలతా
విభ్రమమ్ములు మీఱ
నలుపు మించెడు తళ
త్తళ లీను తెలి కాంతు
లెలరారఁగా మింటి
కెగఁ జిమ్మి నట్టి మొ
ల్లల వెంట నంటు తేఁ
టుల సొంపు గికురించు
తళుకుఁ జూపుల నల్ల
దశపురీ లలనా మ
ణులు వేడ్కఁ దఱచుఁ దొం
గలి తెప్ప లెత్తి క
న్నుల పండు వగు నిన్నుఁ
దిలకింతురు సుమయ్యా !
క్రొమ్మెఱుపు...

45

అవల బ్రహ్మావర్త
మను దేశమును నీదు
నవిరళం బైన ఛా
యా మాత్రమునఁ జొచ్చి
క్షత్ర సంగ్రామ సూ
చక మైన యా కురు
క్షేత్ర రాజము నటం
జేరఁగాఁ బోవయ్య!
భండనమ్మున నందు
గాండీవ నిర్ముక్త
చండ కాండముల నా
గాండీవ ధన్వి భూ
మండ లేశ్వర వక్త్ర
మండలమ్ములఁ గప్పె
నిండు ధారల నీవు
నెత్తమ్ములం బోలె.

క్రొమ్మెఱుపు...

46

పరమ బంధువు లైన
కురు పాండవుల స్నేహ
గరిమ మై నాలమ్ము
దొరఁగి నాఁగలి తాల్పు
ప్రియ మయ్యు రేవతీ
నయ నోత్ప లాంకిత
మ్మయిన హాలా రసం
బట వీడి యేనదీ
జలము సేవించె నా
సారస్వత పవిత్ర
సలిల మాని యఘమ్ముఁ
దలఁగి యంత శ్శుద్ధి
గలవాఁడ వగు మయ్య !
జలద ! నీవును; నీకు
నలుపు కేవలము వ
ర్ణమున నే యగుఁగాక !

క్రొమ్మెఱుపు...

47

జలధరా! యవల ఖన
ఖల పర్వతము పొంత
వలి గట్టు నం దుండి
యిలకుఁ డిగిన యట్టి
సగ రాత్మజుల స్వర్గ
సోపాన పంక్తి యా
గగన గంగను బ్రీతి
గదురఁ జేరఁగ దయ్య!
హరుని యౌదల నెక్కి
తరఁగ చేతులు సాఁచి
పొరి నిందు లేఖతోఁ
బొదివి జుట్టును బట్టి
కనుబొమల్ ముడి వెట్టు
గౌరి మోమును జూచి
యనయము నురుంగు గమి
నా గంగ నగు చుండు.

క్రొమ్మెఱుపు...

48

వెనుక సాఁబాల్ మింట
ప్రేలాడ సుర హస్తి
యును బోలె నట ముందు
కొరగి యడ్డమ్ముగాఁ
బటికంపుఁ దెలి చాయఁ
బరఁగు నన్నది నీటి
నట నీవు ద్రావఁగా
నభిలషించెద వేనిఁ
గాలాంబు వాహ! త
త్క్షణము యా వెల్లువల్
నీలాల రుచు లీను
నీ నీడ సోఁకఁ బాటి
కనఁగ నొండొక చోటఁ
గాళిందితోఁ గూడు
కొని నట్టు లయ్యెలు
కొమ రారెడుం జుమ్మ.

క్రొమ్మెఱుపు...

49

అలసి కస్తురి మెక
్కములు పరుండఁగ నాభి
వలపుర్లఁ వాసించు
శిలలతో నొప్పారి
వలి మంచు గడ్డలం
దెలు పారి మిన్నెటి
తొలి పుట్టు కత మైన
వలి గట్టు నటఁ జేరి
కలయఁ బైకొను దారి
యలపు దీర్చెదు నొక్క
లలిత శృంగమున నీ
వెలమి మైఁ గూర్చుండఁ
జెలసి కోరాడు నా
శివు నంది కొమ్మునం
బొలుపారు కార్పట్టి
బురద సొంపు వహింతు.

క్రొమ్మెఱపు...

50

సరళ శాఖుల మొద
ల్లోరయుట౯ జనియించి
కరువలిం దరికొన్న
కార్చిచ్చు, మిణుఁగురుల్
వరపి త చ్చమరికా
వాలముల్ గాల్ప, న
గ్గిరి రాజునకు నందుఁ
గీడు వాటిలు నేని
నురు వారి ధారలం
బోరిఁ గ్రుమ్మరించి స
త్వరమ తద్బాధ యం
తయును జ ల్లార్చుమీ
గురుత రాప న్నిమ
గ్నుల యార్తిఁ బాపు టే
ధర నుత్తముల సంప
దకు ఫల మ్మగుఁ గాదె!

క్రొమ్మెఱుపు...

51

ద్విరద విభ్రాంతి న
　　　　గ్గిరి మీఁద శరభముల్
సరభసమ్మున నిన్నుఁ
　　　　బొరిగొనం దుముకఁ ద
త్సరణికిం దొలఁగు మ
　　　　త్తటి గాత్రములు ప్రయ్య
ధరఁ గూలు నవియు నం
　　　　తటితోన పో నీక
యొడ తెంపు లే నట్టి
　　　　వడగండ్ల వాన బి
ట్టడరించి వాని యే
　　　　పుడుపు మయ్యా! పయోద!
ఫలకారి గా నట్టి
　　　　పనులకుఁ దొరఁకొన్న
పలువ లెందును మహా
　　　　పరిభూతి పా ల్గారె!

క్రొమ్మెఱుపు...

52

అట నొకానొక తాతి
యందు సంతత సిద్ధ
పటల పూజిత మైన
భవు పదాంబుజ ముద్ర
గనుపట్టు నద్దాని
కిని సభక్తికముగా
వినతుండ వగుచు వల
గొను మయ్య ! జలవాహా !
దానిఁ గన్గొను శ్రద్ధ
ధాను లుద్ధుర సంచి
తైనో నికాయమ్ము
నెడఁబాసి యిందు నె
మ్మేనులఁ విడిచి యా
మీఁద సుస్థిర గణ
స్థానమ్ము నొంది శా
శ్వతు లయ్యెదరు సూవె.

తొమ్మెలుపు...

53

నిరతమ్ము గాలులన్
　　నిండు బొంగు వెదుళ్ల
సురుచిర ధ్వని కల
　　శ్రుతుల నీనుచు నుండ
నవ్వేణు రుతి వెంట
　　నంటి కిన్నర సతుల్
ముప్పేటి గెలుపు పెం
　　పును బాడ నవ్వేళ
గవుల మార్మ్రోగు నీ
　　కమనీయ గర్జితా
రవము గంభీర మ
　　ర్దల నాద మగు నేని
రంగారఁ దాండవా
　　రంభి యౌ శూలికిన్
సంగీత మచ్చోట
　　సంపూర్ణ మగుఁ జుమ్మ.

క్రొమ్మెఱుపు...

54

ప్రాలేయ గిరి తటో
పాంత భూములయందుఁ
గ్రాలు నాయా విశే
షాలఁ జూచుచుఁ బోయి
పరశు రాముని కీ ర్తి
పథము నంచలు వోవు
సరణి యా నా క్రౌంచ
గిరి బిలమ్మును జొచ్చి
సరిగ నడ్డమ్ముగాఁ
జక్కఁగాఁ జాఁగి యు
త్తర దిక్కునకును న
త్వరముగాఁ బోవయ్య!
బలిని బంధింప నం
బర తలంబునఁ బర్వ
నల విష్ణుదేవు శ్యా
మల పాదముం బోలె.

క్రొమ్మెఱుపు...

55

అల క్రౌంచ రంధ్రమున్
వెలలి మీఁదుగ నేగి
బలిమి రావణుఁ డెత్తఁ
బగులు నెత్తముల సం
దులు గల్గి వేల్పు టిం
తుల మించు టద్దమై
పొలు పారు కైలాస
మునకు విందవు గమ్ము
కలువ పూవుల చాయఁ
దెలు పారు ఘన శృంగ
ములతోడఁ గూడి మి
న్నులు రాయు నా వెండి
మల యొప్పు బహు దిన
మ్ముల నుండి ప్రోవైన
యలికనేత్రుని యట్ట
హాస రాశియ పోలె

క్రొమ్మెఱుపు...

5

56

నునుపుఁ గాటుక చాయ
                    గనుల పండువు సేయఁ
దన రారు నీవు నె
                    త్తమున వ్రాలిన యంత
నలుగునన్ బలిమిమై
                    నపుడ త్రుంచిన యేస్గు
పలు తునుకయుం బోలెఁ
                    దెలు పారు నకొండ
కను తెప్ప వేయకే
                    కనుఁగొనం దగి నట్టి
కనువిం దయిన వింత
                    కాంతిఁ దాల్చెడుఁ జూవె
బలుపు మూఁపున యందుఁ
                    జెలు వైన క్రొన్నెలి
వలువ దాల్చిన యట్టి
                    బలరాముఁడుం బోలె.

క్రొమ్మెఱుపు...

57

శీలాద్రి వైన యా
కైలాసమున యందు
వ్యాళ కంకణము ముం
గేలఁ దాల్చుట మాని
శూలి కైదండ యీ
లీలఁ గాల్నడక నా
శైల పుత్త్రిక ప్రీతి
సంచరించెడు నేని
నీ లోని నీళులన్
నెఱి గట్టివడఁ జేసి
యోలి నీ యొడలు ప
ర్వాలు గా విరచించి
యా లేమ మణి తటా
గ్రారోహణము సేయ
నీలాల నును మెట్ల
చాల వై కొలువుమీ.

క్రొమ్మెఱుపు...

58

కడు వాఁడి వజ్రంపుఁ
గడియాల యంచులన్
నిదుర గంటులు వెట్టి
నీ రోడిగిలఁ జేసి
యెడ వేడ్కమై వేల్పుఁ
బడఁతు లయ్యెడ నిన్ను
జడ యంత్ర గృహముగాఁ
జలిపి క్రీడింతు ర
మ్మడఁతు లందాక వేళ
మందు వేసవిని జే
పడి నట్టి నినుఁ బట్టి
విడువ కుందుదు రేనిఁ
దడయ కాటల వారు
దవుల వీనులు సెవ్వ
డ్వడఁ జేయు నురుములన్
జడిపించి చను మయ్య!

క్రొమ్మెఱుపు...

59

పసిఁడి తమ్ముల కుక్కి
పట్టైన యట్టి మా
నస సరోవరము నం
దలి నీరు గ్రోలు చ
క్కొ-లనఁ గ్రీడించు వే
ల్పుల యేనికకు మోము
వలువ వై తుణకాల
మెలమి సేకూర్చుచున్
లలిత కల్పక కిసా
లయ దుకూలమ్ములన్
మలయు నీ పిల్లగా
లులచేఁ గదల్చుచున్
జలధరా! వివిధ లీ
లలఁ దేలుచు నిజేచ్ఛ
నల శైలరాజమ్ము
ననుభవింపఁ గదయ్య!

క్రొమ్మెఱుపు...

మొయిలు రాయబారము

60

చదలేటి వలిపమ్ము
చక్కఁ గ్రిందికి జాఱ
నోడిగి యుజ్జ్వల భంగి
నుచ్చైర్విమాన మై
జలబిందువులఁ జిల్కు
జలద బృందము మీఁద
నలమి ముత్తైపు సరుల్
గల ముంగురుల బెడం
గొలుకఁ గైలాస శై
లోత్సంగ తల మందుఁ
జెలికాని తొడ మీఁది
చెలి వోలె నలరు మా
యలకఁ జూచిన యంతఁ
దెలిసికోఁ గల వీవు
జలద! సంతత కామ
చారి వౌదు గ దయ్య!
క్రొమ్మెఱుపు...

మొయిలు రాయబారము

కలిమి చెలి కాఁపురము మాయల
కా పురము సొబ గెందుఁ గలదా?
జలద! నీ క్రొమ్మెఱుపుఁ జూపులు
సఫలముగ నది చూడ వలదా!

1

చెలులు మెఱుపుల యొఱపు లీనఁగఁ
జిత్తరులు హరివిండ్లఁ బోలఁగఁ
గులుకు మద్దెల రవళు లుఱుముల
యులివులం దలపించు చుండఁగఁ
గలికి రతనపు నేల లంత
ర్జలము దొరయఁగ మిన్నొరయు మా
యలక మేడలు నిన్ను నున్నతు
జలధరా! సరిపోలెడున్.

కలిమిచెలి...

2

కరమునఁ గ్రీ లారవిందముఁ
గురులయందును బాలకుందము
సురుచి రానన మందు లొద్ధుగ
విరి దుమారముఁ గ్రొమ్ముడిని లేఁ
గురవకమ్మును జెవిని దిరిసెన
విరియుఁ బాపట నీదు రాకం
బొరయు నీప సుమమ్ముఁ దాల్తురు
పొల్తు లెప్పుడు నప్పురిన్.

కలిమి చెలి...

3

నిత్య పుష్పములై మ దాళుల
నిస్వనమ్ముల నొప్పు ద్రుమఁకులు
నిత్య పద్మము లగుచు హంసక
నికర మేఖల లూనుఁ గొలఁకులు
నిత్యమును బురి విప్పి యాడుచు
నిక్కి పాడును భవన కేకులు
నిత్యమును వెన్నెలలఁ గాయుచు
నిశలు భాసిలు నప్పురిఁ.

కలిమి చెలి...

4

చెలుఁ దోఁకొని ప్రతిఫలించెడు
చిన్ని చుక్కల పూలు పఱచిన
చలువ క్రొన్నెల ఱాతి నేలల
చంద్రశాలల నెక్కి జక్కులు
చెలఁగి మద్దెల లుఱుము లుఱుమఁగఁ
గలికి పాటలు నాట లొప్పఁగ
మలసి రతి ఫలమైన కల్పక
మధువుఁ గ్రోలుదు రప్పురిన్.
కలిమిచెలి...

5

సురల నువ్విళు లూర్చు కన్యలు
సురధునీ ఘన సైకతమ్ములఁ
దరఁగ గాలులఁ దటరు హేమర
తరుల నీడలు నలఁత వాపఁగ
సురిఁగి బంగరు టిసుక కుప్పలఁ
జొనిపి డాఁచిన మణుల వెదకుచు
నరుస మొప్పఁగ గూఢ మణి యను
నాట లాడుదు రప్పురిన్.
కలిమిచెలి...

6

పెరిమ నీవులు సడలి జాఱెడు
　　ప్రియల వలువల వణఁకు మీఱెడు
కరములన్ రహిఁ బ్రియులు లాగఁగఁ
　　గరము సిగ్గున మ్రగ్గి యచ్చెలు
లరిది దీప్తుల రత్నదీపిక
　　లార్పఁ గుంకుమ చూర్ణ ముష్టులఁ
బరపి నిష్ఫల యత్నలై తడఁ
　　బాటు నొందుదు రప్సరిన్.

కలిమిచెలి...

7

కేళిఁ దనిసిన ప్రియులు తమ కవుఁ
గిళ్ల సడలుప రతుల బడలిన
గోలలను నడిరేల నీ మఱుఁ
గుం దొలంగి వెలుంగు శశి కర
జాలములచేఁ గరఁగి చల్లని
జల లవమ్ముల సారెఁ జిలుకుచు
మేలు కట్టుల వ్రేలు క్రొన్నెల
రాలు దేర్చెడు నప్పురిన్.

కలిమి చెలి...

8

ఘన విమాన చయాగ్ర భూముల
గాలి పురికొలుపఁగ భవాదృశ
ఘనులు సొచ్చి నిజోద బిందులఁ
గమ్ర చిత్ర పటాలు పాడ్చెడు
పనికి నై కడు సందియంపడు
భంగి నొయ్యన ధూమ వేషము
పనుపడం గిటికీల తెరువునఁ
బైకి జాఱుదు రప్పురిన్.

కలిమి చెలి...

9

అనుప మాతృయ భూరి నిధులు గ
లట్టి కాముకు లచ్చరలతో
నెనసి చైత్రర థోప వనమున
కేగి ముచ్చట లాడుకొంచును
ధనదు కీర్తిఁ గల ధ్వనిం బయి
స్థాయిఁ బాడెడు కిన్నరులతో
ననుదినమ్మును గూడి వేడుక
లనుభవించెద రప్పురిన్.

కలిమిచెలి...

10

కురుల నుండి సురాగ సుమములు
గొప్ప కొప్పుల నుండి ముత్తెపు
సరులు చెక్కుల పత్రములు చెవి
సందు నుండి పసిండి తామర
లురు కుచమ్ముల నుండి హారము
లురలి రే లభిసారికల్ వడి
నరుగు దారి నెఱుంగఁ జెప్పెడు
నప్పురమ్మునఁ బ్రొద్దుటన్.

కలిమిచెలి...

11

అల ధ నేశ్వరు చెలిమి నచట స్వ
యమ్ముగా నిట లాతుఁ డుండుట
నళి గుణ మ్మగు విల్లు దాల్చ భ
యంపడుఁ గా మదనుండు తలఁచుగఁ
గలికి బొమముడి విండ్ల వెడలుచుఁ
గామి లక్ష్యము లం దమోఘత
నలరు చెల్వల చూపుఁ దూపు లె
యతని పని నెఱవేర్చెడున్.

కలిమి చెలి...

12

పలురకపు వలువలును గనులకు
విలసనము లలవఱచు మధువును
నలరులును లేఁజివురులును వివి
ధాభరణములుఁ జరణ పంకజ
ములకు లత్తుక రంగు పూఁతలు
మొదలుగాఁ గల వింత తొడవులఁ
జెలుల కెప్పుడు నందు వేలుపుఁ
జెట్టులే సమకూర్చెడున్.

కలిమి చెలి...

13

ఇట్టి సొంపుల కాట పట్టయి నట్టి
యల యలకాపుర మ్మందు ధనేశు
నగరికిఁ గడుఁ జేరువగ నుత్తరమున
నింద్ర చాపము వోలె నింపారుచున్న
మణి తోరణమ్ముతో మా యిల్లు సఖుఁడ!
దూరమ్మునకె చక్కఁ దోఁచెడుం జుమ్మ!;

మా యింటి ముందట నా యింతి కరము
పెరిమఁ బెంచిన యట్టి పెంపుడు బిడ్డ;
చేతి కందుచు నున్న చిన్ని క్రొంబూవు
గొలల వ్రేఁగున వంగు కొమ్మలతోడి
వర బాల మందార తరు వొండు గలదు.

14

మఱియు మా లోఁగిట మరకత మణుల
మెట్లతో వైదూర్య మృదు నాళము లయి
విరియు బంగారు తామర పూలతోడఁ
గను విందు గొలుపు బొడ్డన బావి గలదు;
ఆ బావి విమల తోయముల యందుండు
రాయంచ గములు నీ రాకఁ జూచియును
నులు కేది యిమ్ముల నుండెడుం గాని
దరి నున్న మానస సరసికిం బోవు.

15

అల బావి యొడ్డున లలి తేంద్ర నీల
కలిత మా శిఖరమ్ము గలిగి పసిండి
యరఁటి చెట్టులు చుట్టు నలమికో నొక్క
కేళి శైలమ్ము చూడ్కికి వేడ్క సేయు;
చెలికాఁడ! నా ప్రేయసికిఁ బ్రియ మ్మగుట
మెఱుపుఁ దీవలతోడ మేఱయు నిన్ జూచి
యతి కాతరం బైన యంతరంగమున
నిప్పు డద్దాని నే యిచట నేఁ దలఁతు.

16

గోరంట వెలుగుతోఁ గొమరారు బండి
గురివెంద తీవ చప్పరపు మేల్చవికె
కొక వంకఁ బొగడ వేఱొక వంకఁ బ్రచల
కిసల రక్తాశోక మెసలారు నందు;

ఆతత ప్రీతి మై నా తోడఁ గూడ
నతుల దోహద మిష నా నీదు సకియ
పుక్కిటి మధు రసమ్మును గోరు నొకటి
తనుపు డా కాలి మన్ననఁ గోరు నొకటి.

17

చెలు వారు నా రెండు చెట్టుల నడుమ
ముదిరియు ముదురని వెదురు డా ల్గదురు
పచ్చటా యరుఁగుపైఁ బటికంపుఁ బలక
గల మన్కిపట్టు పా న్గడ యొండు గలదు;

గల్లు గల్లునఁ జేతి కడియముల్ మ్రోయఁ
దాళ సంగతుల నా తరుణి యాడించి
విడువ నప్పలకపైఁ గడ సంజ వేళ
నీదు నెచ్చెలి నెమ్మి నెమ్మి మై నుండు.

18

వాకిటి కిరు వంక వ్రాయంగఁ బడిన
శంఖ పద్మమ్ములం జక్కఁ గన్గొనియు
నెద నిల్పికొని యున్న యీ యానవాళ్ల
మా యిల్లు దెలిసికొమ్మా! సాధు వర్య!
ఇపుడు తప్పక నాదు నెడఁ బాటు చేతఁ
జె న్నెది మా యిల్లు విన్ననై యుండు
మార్తాండుఁ డస్తాద్రి మాటున కరుగ
నిజ కాంతిఁ గో ల్పోదె నెత్తమ్మి పూవు.

19

వేగంబ చొరఁబాఱ వీ లగు నట్లు
గున్న యేనుఁగు పాటి కొలఁది మైఁ దాల్చి
యందంపుఁ జఱియల నల రారు చున్న
యక్కేళి నగముపైఁ జక్కఁ గూర్చుండి
మిణుఁగురుం బురువుల మినిమి కీడైన
యత్యల్ప కాంతితో నప్ప టప్పటికి
మిస మిస లాడు నీ మెఱుఁగుఁ జూపులను
భవనమ్ము లోనికిం బఱపం గదయ్య!

20-21

మెఱుపుఁ దీవియఁ దెగడు
మేను గల లతకూన
బెడఁగు నడి జవ్వనపు
బిగువు గల జవరాలు
కొనలు వాఱిన పల్లుఁ
గ్రొన్ననలు గల సుదతి
పరువంపుఁ గెందొండ
పండు వాతెఱ నాతి
వడఁ కాడు బడుగు నె
న్నడుము గల యెలనాగ
బెదరు లేటి పొలంతి
బెళుకుఁ జూపుల యింతి
కడు లోఁతు పొఁతు గల
సుడి పొక్కిలి వెలంది
పిఱుఁదు బరువున నంచ
పెంటి నడ గల పడఁతి

మొయిలు రాయబారము

వలుద చనుఁగవ సుంత
　　వంగువాఁలు మిటారి
చెలువలను బనిఁ బూని
　　సృజియింప దొరఁకొన్న
నలువ తొలుతటి శిల్ప
　　కళ యనఁగఁ దగు మగువ
కవవాసి నోగులు జ
　　క్కవ వెంటి వలె నొంటి
సహచరుఁ ననుఁ బాసి
　　జాలి గొను వాల్గంటి
మితకలాలాప యం
　　చిత సద్గుణ కలాప
నా యింటఁ గనుపట్టు
　　నాదు రెండవ ప్రాణ
మదియ యంచు నెఱుంగు
　　మయ్య! నెచ్చెలికాఁడ!

మొయిలు రాయబారము

ఈ దీర్ఘ దివసముల
నెటులో వేఁగించుచును
మంచుఁ గారునను దా
మర తీవయుం బోలె
గాట మగు నెడఁబాటు
కాఁకలను వసి వాడు
బోటి రూపము మాఱి
పోయి యుండఁగ వచ్చుఁ
బెను వంత నింత మా
ఱేన యంత మాత్రాన
నది నా నెలంత గా
దనుకోకు మీ నీరదా !

22

ఎడతెంపు లేనట్టి యేడ్పుల చేతఁ
గర ముబ్బి యున్న వా ల్గందోయి తోడఁ
గడు వేఁడి నిట్టూర్పు గాడ్పుల చేత
వన్నె దొఱంగిన వాతెఱ తోడఁ
గూడి ప్రే లాడు ముంగురుల లో నొదిగి
తోఁచియుం దోఁపక తో బూచు లగుచు
జెయిఁ జేరఁబడు నారి చిన్నారి మొగము
నీ యడ్డ పాటున నిజ రుచిం దొఱఁగు
నల చందమామ దైన్యము నొంది యుండు.

23-24-25

నా రాక నెమ్మదిం
గోరి యయ్యెడ దేవ
తారాధనము బత్తి
నాచరించుచు నుండి యో
యెడఁబాటు వగపు చే
బడు గైన నా రూపు
దడ వెడఁద భావించి
తవిలి వ్రాయుచు నుండి యో
ఆ కలికి తొలు దొలుత నీ కంటఁ బడు నంచు
నాకుఁ దోఁచెడు మిత్రమా !

నీ మీఁద రహిఁ గలుగు
సామిఁ దలఁతువె యనుచు
నామోద మటి పంజ
రాంతరమ్మున నున్న
గోము గల కల వాణి
గోరువంకను జేరి
ప్రేమమ్ము నిండారఁ
బ్రీతి నడుగుచు నుండి యో

మొయిలు రాయబారము

మలిన వసనావృతిని
జెలువేదు తోడ మీఁదఁ
గల వీణ నిడికొంచు
లలి మ దంకితము లగు
వలపుఁబాటలు వాడఁ
దలఁచు చోఁ గన్నీళ్లు
జలజల దొరంగి తీఁ
గలు దడియు చుండ ని
చ్చలు నెటులో తుడుచుచును
బలు మఱుం గలకఁ దన
తొలి కూరిచిన మూర్ఛ
నలనె మఱచుచు నుండి యో
ఆ కలికి తొలు దొలుత నీ కంటఁ బడు నంచు
నాకుఁ దోఁచెడు మిత్రమా!

మొయిలు రాయబారము

తక్కు నెడఁబాటు నెల
లొక్కొకటి గాఁ గడప
చక్కి నిడు పూల తో
లెక్కిడుకొనుచు నుండి యో
మక్కువను భావ గతి
నెక్కొలుపు సంభోగ
మక్కఱకుఁ దెచ్చికొని
యనుభవించుచు నుండి యో
ఆ కలికి తొలు దొలుత నీ కంటఁ బడు నంచు
నాకుఁ దోఁచెడు మిత్రమా !

ఇవి యే కదా ప్రియుల
యెడఁబాటులను దఱచు
ఉవిదలకుఁ దగు వినో
దోపాయములు మిత్రమా !

26

పగటి తటి నాయాయి
పని కల్మి నెడఁబాటు
నెగు లంతగా నొంప
నేర దయ్యెది రేయిఁ
దగు వినోదము లేమి
ద్విగుణ మై కలఁచు న
ట్లగుట నేలఁ బరుండి
పొగులుచుఁ నిదుర లే
కగచాట్లు పడు చుండు
నాసతిని నడు రేయి
నట సూచి యమ్మేడ కిటికీ పయిని నుండి
తటుకునను నా వార్తఁ దరుణికిని వినిపించి
తనియింపు మో యంబుదా!

27

కొలఁది మీఱు మహోద్ధిఁ
గొని కృశించిన దానిఁ
దొలి దిక్కు మొగ నొక్క
కళతోడి నెల వోలె
నలరుఁ బాన్పున నొత్తి
గిలి పరుండిన దాని
నెలమి నాతోఁ గూడఁ
దొలి యిచ్చు మెయిఁ గేళి
సలుప నిముసము వోలె
జరగి పోయెడు రేయి
కొల మీఱె యిపు డేచఁ
గ్రొవ్వేఁడి కన్నీళ్లఁ
గలఁత మెయి నెట్టులో
గడపు చుండెడు దాని
నట సూచి యమ్మేడ కిటికీ పయిని నుండి
తటుకునను నా వార్తఁ దరుణికిని వినిపించి
తనియింపు మో యంబుదా!

28

జాల మార్గము నుండి చల్ల నగు చంద్ర పా
దాలు రాఁగాఁ దొంటి తమినెదు రరిగి తెఱఁగు
మాలి యరిగిన యట్ల మరలిపోయిన చూడ్కిఁ
జాల వెతఁ గన్నీటి చాలు జాల్కొనఁ బొదువు
లీల ఱెప్పల నప్పళించుచును నఱ మోడ్పుఁ
గ్రాలుఁ గందోయి తో పోలుచును దుర్దినపు
వేళ ముకుళింపకయు వికసింపకయు నుండు
నేల తామర తీవ వోలెఁ దోఁచెడు దాని
నట సూచి యమ్మేడ
కిటికీ పయిని నుండి
తటుకునను నావార్తఁ దరుణికిని వినిపించి
తనియింపు మో యంబుదా !

29

పలుగప్పుఁ జివురు బీఁటలు వాఱ నొండొండ
యొలయు పెనువేఁడి నిట్టూర్పు గాడ్పులచేతఁ
దలయంటు లేకుండ జలకమ్ము లాడుటం
జెలు వేది బిరు సెక్కి తెలి చెక్కులను వ్రేలు
నలక జాలమ్ములను దొలఁగ ద్రోసెడు దానిఁ
గల నయిన నా పొందు గలుగు నేమో యనుచుఁ
దలఁచి నిద్దుర మీఁది వలపు నించెడు దానిఁ
గలఁక మెయిఁ బొరిఁ బొరిం దొలఁకు కన్నీళ్లు పె
ల్లలమి నిద్దుర రాక యలఁత సెందెడు దాని
నట చూచి యమ్మేడ
కిటికీ పయిని నుండి
తటుకునను నావార్తఁ దరుణికిని వినిపించి
తనియింపు మోయంబుదా !

30

విరిసరులఁ దొఱఁగి తొలి
విరహా దివసము నాఁడె
సరగ సిగ గట్టుకొని
శాపాంతమున నేన
యరుసమున నరుదెంచి
యది విప్పవలె నన్ను
యరిది పూనిక కల్మి
నది యొక్క జడ గట్టి
బిరుసువడి విషమ మయి
పెను నొప్పి యిడ దానిఁ
బెరుఁగు గోళులతోడి
కరముతోఁ బలుమాఱు
విరివి చెక్కిలి నుండి
వెను ద్రోసికొను దాని
నట సూచి యస్మేడ కిటికీ పయిని నుండి
తటుకునను నావార్తఁ దరుణికిని వినిపించి
తనియింపు మో యంబుదా !

31

తోడవులు విడనాడి కడు మెత్తనైన
యొడలు సారెకు దుఃఖ మొదవఁ బానుపునఁ
జేర్చు నయ్యబలఁ జూచినఁ దప్పకుండ
నీకును నొదవుఁ గ్రొన్నీటి కన్నీరు
ఆర్ద్ర హృదయులు దయామయుల్ గారె.

32

నీదు నెచ్చెలికి నా మీఁద నున్నట్టి
యొడలేని యాప్రేమ నెఱుఁగుదుం గాన
నెడఁబాటు మున్నెన్నఁ డెఱుఁగని దగుట
నిట్టి దౌనది యంచు నెంచితిం జూవె
యందమ్ము గలవాఁడ నన్న గర్వమ్ము
నను నిట్లు ప్రేలించె నని యెంచకయ్య!
నే నన్న దిది యెల్ల నేఁ డెల్ల నీకుఁ
దమ్ముఁడా! యచటఁ బ్రత్యక్ష మై తోఁచు.

33

వ్రేలాడు ముంగురుల్ గ్రేఁగంటి చూపు
నడ్డుకోఁ గాటుక జిడ్డైన లేక
మధుర మా మధు సేవ మానుటం జేసి
బొమ విలాసమ్ముల బొత్తిగా మఱచి
కడు సోలు నవ్వాలుగంటి డాకన్ను
దరికి నీవేగఁ దాఁ బొరిఁ బొరి నదరి
మీను లోలోఁ గొట్టుకో నట్టె కదలు
కలువ పూ సిరి తోడఁ దులఁ దూఁగుఁ జూవె.

34

ఘన! నాదు కొనగోటి గంటులు లేమిఁ
దడవుల నలవాటు పడిన ముత్యాల
చేరుల దైవమ్ము చెద్దయిఁ బోనాడి
యరఁటి కంబము వోలె నతి గౌర మగుచు
బలిమి నే సుర తాంతముల నొత్తు చుండు
నతివ డా తొడ గూడ నదరెడుం జుమ్మ.

మొయిలు రాయబారము

35

చెలియ యత్తఱి నరిది నిద్దురఁ
జెంది యిష్టుల నుండు నేనియు
జలద ! యుఱుముల మేలుకొలుపక
జాము సేపట వేచి యుండుము
కలను బ్రియు నను నెట్టకేలకుఁ
గాంచి గాటపుఁ గౌఁగిలింతలఁ
జెలువ పొందెడు సౌఖ్య సంపదఁ
జెఱుపఁగా దొరఁకొకుమీ.

నిద్రిత-యషాంగన

36

నెలఁతుకం బిదప నీ నీటి తుంపురులఁ
జల్లు నా గాలి చేఁ జక్క మేల్కొలిపి
మొల కెత్తు లే జాజి మొగలతోఁ గూడ
సేదఁ దేర్చి గవాక్ష సీమఁ గూర్చున్న
నీ వైపు నిశ్చల నేత్ర యై చూచు
నమ్మాన వతితోడ నతి ధీర వృత్తి
మెఱపు లో నణఁచి నీ యుఱుముఁ బల్కులను
గడఁక మై నిటు పల్కఁ దొడఁగుమీ సఖుఁడ!

37

అమ్మ! ముైదువరాల! నీ పతి
కనుఁగు మిత్త్రుఁడ నతని వార్తల
నెమ్మనమ్మున నిలిపి చయ్యన
నీకుఁ దెలుపఁగ నిటకు వచ్చితి
నెమ్ము తమ ప్రియ తముల జడలను
విప్పఁ దహ తహ పడెడు పాంథుల
నమ్మలిక వోఁ జెవుల విం దగు
నుఱుములను ద్వర పెట్టి పంపెడు
క్రొమ్మొయిలు రాయఁడను నే నిది
నమ్ము మమ్మ! సతీమణీ!

38

అని పల్కినంతనే యా సాధ్వి యలరి
జనక పుత్త్రిక వాయు తనయునిం బోలె
నెద వేడ్క విరియ మోమెత్తి నిగ్గాంచు
మన్నించుచుం దవిలి నీ మాట లాలించు
నెడఁబాటుం గారగ్గి నెరియు చెల్వాలకుం
జెలికాఁడు దెచ్చిన చెలువుని వార్త
తమి నించు మించు కూటమి సాటి గాదె.

39

పరుల మేల్గోరి జీవనమును బుచ్చు
పర మోపకారి! నా ప్రార్థనోక్తులను
జెల్లించుటకును మేల్ సేసి నీయంత
నినుఁ గృతార్థుని జేసికొనుటకుం గూడ
నిటు చెప్ప నొప్పు నా యింతితో మొదట
"నీ భర్త యెడఁబాటు నెగులోర్చి బ్రదికి
రామగిర్యాశ్రమ సీమ నున్నాఁడు
అబల! నీ దగు సేమ మడుగు మన్నాఁడు"
అని పల్కు మాపన్ను లగువారి తోడఁ
దొలు దొల్త ననఁ దగ్గ పలుకిదే కాదె.

40

దా దాలఁ దూలి పగ
దారి దైవము చెఱ్ఱు
నినుఁ జేరు కొను దారిఁ
గన లేక నీ విభుఁడు
కడుఁ జిక్కి గాటంపుఁ
గాఁకలను సుడు కెక్కి
కన్నీళ్ల నాని యు
త్కట వేదనం బూని
యొండొండ వేఁడి ని
ట్టూర్పు గాడ్పులఁ బుచ్చు
నట్టి తన మేనితో
నట్టిదగు నీ మేనఁ
గడ లేని వివిధ సం
కల్ప కల్పనలఁ గా
వించి తా నేకీభ
వించు చున్నాఁ డమ్మరో!

41

చెలుల కట్టెదుట నీ
చిన్ని నెమ్మొగ మంటఁ
గలుగు నను నాస మొయి
వెలికిఁ జెప్పఁగఁ దగ్గ
పలుకులే యయ్యు న
ర్మిలి రహస్యము వోలెఁ
జెలువ ! నీ చెవిలోనఁ
జెప్పఁ దివిరెడివాఁడు
తొలఁగి కనఁగా వినఁగ
నలవి గానట్టి ద
వ్వుల నున్కిఁ జేసి నీ
చెలువుఁ డిప్పుడు మహో
త్కలికా రచిత పదా
వళుల నా నోటఁ దన
పలుకులుగ నీ తోడఁ
బలుకు మనె నా యిమ్మొ
యిలు రాయబారమ్ము
కలికి! యిదె యాలింపుమా.

"జీవి తేశ్వరి! నిన్నుఁ బాసి యు
జీవములతో నుంటి నకటా!
దేవి! యీ కఠినాత్ము దుర్దశ
తెలుఁ గొ కించుక వినఁగదే.

42

అలరుఁదీఁగల మేని సోయగ,
మదరు లేఁతల యందుఁ జూపుల
బెళుకు, చందురు నందు వదనము
చెలువు, నెమిళుల పురుల వేనలి
పొలుప, మేటి యలంతి తరఁగల
బొమల సొబగును జూతు నెప్పుడుఁ
గలికి! నీ నెఱపోల్కి యొకచోఁ
గానఁబడ దది యొందు నయయో!
జీవితేశ్వరి!...

43

పొల యలుకఁ గొని యున్న నిన్నొక
పలుఁగు సిలపై ధాతు రసములఁ
బొలితి యేర్పడ వ్రాసి నీ యడు
గులను బడి నటు నన్ను వ్రాయఁగఁ
దలఁచినంతన సారె బాష్పము
లొలికి చూ పరికట్టి చిత్రముఁ
గలఁచెఁ జిత్తరు వందునైనను
గరుణ మాలిన కటికి దైవము
పొఁతి మన కూటమిని సైఁపక
పోయె నెంతటి పాప మయయో!
జీవితేశ్వరి!...

44

కలలలో నిను నెట్టకేలకుఁ
    గాంచి బిగ్గఁ గవుంగలింపఁగఁ
దలఁచి చేతులు రిత్త బయలికిఁ
    దార్చు చుండెడు నన్నుఁ గన్గొని
కెలని కానన దేవతలు తరు
    కిసలయమ్ముల మీఁద ము త్తెపుఁ
గోలఁదు లగు కన్నీటి బొట్టులు
    గురియుచుందురు పలు మాఱు నయయో!
        జీవితేశ్వరి!...

45

చెలియ! యప్పుడ దేవదారుల
            చివురుఁ దొప్పలఁ ద్రుంచి గంటుల
నొలుకు కమ్మని పాల తావుల
            నూని వలపలి దెసకు నెవ్వఁడిఁ
బొలయు వలిమల గాలులకు నట
            మున్ను నీ మెయి నంటు భాగ్యము
గలిగి యుండు నటంచు వానినిఁ
            గౌఁగిటం గదియింతుఁ జూవే.

జీవితేశ్వరి!...

46

కలయఁ దడిసిన నేల వలెఁ గడు
వలచు నీ మొగమునకు దవ్వయి
కలఁగి బడు గయి యుండినను నను
గాముఁ డిపుడే వెతలఁ బెట్టెడు
మలసి దిక్కుల నలము దట్టపు
మబ్బులను రవిఁ గప్పి తహతహ
గొలుపు నా జడి కారు రోజులు
చెలి ! కటా ! యెటు గడచుఁ జెపుమా!
జీవితేశ్వరి !...

47

నిడుద జాముల రేయి క్షణ మటు
గడచి పోవలె నెండ వేఁడిమి
యుడిగి పవలును నెపుడుఁ జల్లఁగ
నుండఁగా వలె నంచు నెంచుచుఁ
గడఁకఁ దీరని కోరికల వెతఁ
బడుచు నీ యెడఁబాటు కాఁకల
నెడఁద శరణము లేక కుతకుత
నెపుడు నుడుకుచు నుందు నయయో !
జీవితేశ్వరి !...

48

ఎన్నెన్నొ కోరికల నెన్నుకొంచును నేన
నన్ను నిట నిలుపుకొను చున్నాఁడ నటు గానఁ
గళ్యాణి ! నీవు నటుఁ గాని తలఁపుల లోనఁ
దగిలి నాకయి యట్టె దిగులు వడఁ బోకుమీ
సుకము దుఃఖమును దా నొక దాని పై నొకటి
గలుగు నేరికి నంతె కాని సతములు గావు;
ఇల దేహి దశ బండికలు కమ్మి వలె నెపుడుఁ
గ్రిందు మీఁదగుచు గిరగిరఁ దిరిగెడుం జూవె;

తెగువ సేయకు మాస
తెగఁ గోసి కొని యింక
మగువ ! యది తగదు నా
మాట యిది మన్నింపుమా !

49

పాల కడలిని బాఁప పాన్పు నుండి మురారి
నిదుర లేచిన నాఁడె నెలఁత ! నా శాపాంత
మిా నాల్గు నెలలు పీ వెటొ కనులు మూసి కొని
కడఁక మెయి నాకు నయి గడపఁగా వలెఁ జుమిా
వెలఁది యట మిాఁద మన విరహ కాలము నందు
మదిఁ దలఁచి కొన్న యా మన కోరికల నెల్లఁ
బండు వెన్నెలలఁ గన్పండు వై యలరు శర
దమల రాత్రుల యందు ననుభవింతము గాక !

తెగువ సేయకు మాస
తెగఁ గోసి కొని యింక
మగువ ! యది తగదు నా
మాట యిది మన్నింపుమా !

50-51

మును ఒక్క రేయిఁ బాన్పున నన్నుఁ గౌఁగిటం
గదియించి యుండియును గాటంపు నిదుర లో
నేటికో బిగ్గరగ నేడ్చు చుంటివి నీవు
ఇది యేటికే యిట్టు లేడ్చెదీ వని సారె
నిను లేపి యడుగఁగాఁ గను విచ్చి ననుఁ జూచి
యో మోసగాఁడ! నీ వొకతెతో నే మే మొ
సలుపు చుండిన యట్లు కల గంటి నిపు డంచు
నెల న వ్వొలయ నాకుఁ దెలిపి యుంటివి గాదె;
ఈ యభిజ్ఞానమున నేను సేమముగ ను
న్నాఁడ నంచును మదిన్ నమ్మి యుండుము నీవు
లోక వాదమ్మునకు లో నగుచు నా యెడల
జలజాక్షి! మది నొండు దలఁపఁగాఁ బోకుమీ;

ఇల న దేమో కాని
యెడఁ బాటు గలుగంగఁ
జెలువము లదవద లగుచుఁ
జెడిపోవు నని యందు
రనుభూతిం జేసి
యవి యిష్ట వస్తువున
రస తృష్ణ గాని ప్రేమ
రాసు లయ్యెడుఁ జూవె
తెగువ సేయకు మాస
తెగఁగోసి కొని యింక
మగువ! యది తగదు నా
మాట యిది మన్నింపుమా!"

52

మొయిలు రాయఁడ! యిట్లు మొదటి వియుక్తిఁ
జాల శోకించు నీ సకియ నోదార్చ
నంది కోరాటలన్ నలఁగు నా వెండి
మల నుండి వేవేగ మరలి యేతెంచి
తగిన గుర్తుల తోడఁ దర ళాయ తాక్షి
పంపిన నేమంపు వార్తలం దెల్పి
వేఁ బోక తఱి మల్లె విర వోలెఁ బ్రదిలి
తలరు నా జీవమ్ముఁ నిలుపం గ దయ్య!

53

బదులాడ వేమి? యీ బంధు కార్యమ్ము
ననఘ! నీ వొప్పు కొన్న ట్లె క దయ్య!
బదులు వల్కుట నీదు పరమ గంభీర
భావమ్మునకును లోపమ్ము యగు నౌను
మా ఱాడకే డప్పి మై వేఁడు కొనెడు
చాతకమ్ములకును జల మిత్తు గాదె
సత్పూరుషులకు యాచకుల కోరికలఁ
బాటించి తీర్చుటే ప్రత్యుత్తరమ్ము.

54

జలముచా! నీతోడి చెలిమిచేఁ గాని
విరహార్తుఁడ నటన్న కరుణచేఁ గాని
యిది నీకు ననుచితంబే యైన, నాదు
వేఁడికోల్ గొని నాకుఁ బ్రియము గావించి
సురుచిర వర్షాభి శోభివై యుచ్చ
సకల దేశమ్ములం జరియింప వయ్య!
ఇట్లు నీదు మెఱుంగు టిల్లాలి తోడ
నీ కెన్నఁడు వియుక్తి లేకుండుఁ గాక!

(కుడి కన్నదరుట నిరూపించి)

నా కుడి కన్నదరు చున్నదే! ఏమి మేలు చేకూరునో?

(తెరలో)

నలిని రాజీ వాననము నుండి ముత్తెంపుఁ
దెలి మంచుఁ గన్నీరు దొలఁగింప ననురక్తి
యెల రార విధి యుక్తి నినుఁ డిదే దయచేసెఁ
గవ వాసి నొగులు జ
క్కవ పులుంగా! యింక
నెవ్వు లేది వెంటి తో
నీవు గూడుదు గాక!

(వినుట నభినయించి)

ఎవరు చెపుమా ఖండిత నాయికల నుద్దేశించి నా పాడిన గీతిక నే యనువదించుచుఁ జక్రవాక మిషమున మత్ప్రియా సంగమమును సూచించు చున్నారు?

(నలుగడలఁ బరికించి చూచి)

ఇం దెవ్వరును లేరే!

నా దీనావస్థకు జాలినొంది ముత్తెంపుఁ గొలఁదు లగు కన్నీటి బొట్టులు గురియుచుండు నివ్వన దేవత లై యుందురేమో?

(ఒడలు పులకరించి, మహోల్లాసముతో)

ఆశ్చర్య మాశ్చర్యము!!

నా శాప కాలము ముగియకుండఁగనే, యస్తంగ మితములైన నాదైవత మహిమ లన్నియు నాకస్మికముగా నాయం దావిర్భవించిన విది యేమి?

(ఇంచుక సేపు ధ్యానము నటించి మహానందముతో)

దుర్భర వియోగబాధ భరింపఁ జాలక నా ప్రేయసి మద్గృహ దైవతము లగు పార్వతీపరమేశ్వరుల యడుగు లపైఁ బడి శరణు వేఁడుచు సొమ్మసిల్లిన నయ్యార్తశర

ణ్యులు కరుణించి ప్రత్యక్షమై నా ప్రియురాలి నూఅడించి "బిడ్డా! నేఁడే నీభర్తం గలసికొందువు. ఇంతటి నుండి మీ కెన్నఁడును వియోగబాధ గలుగకుండుఁ గాక!" యని వరం బొసంగి తత్క్షణమే కుబేరుని బిలిపించి నాశాపమును గ్రమ్మఱింపు మనియు, నిధిరక్షణసేవకవృత్తినుండి నన్ను విముక్తుని జేసి నాసంపూర్ణ వేతన ముపకార వేతనముగా నాకొసంగుచుండుమనియు నాజ్ఞాపించి యంతర్ధానము నొందిరి.

అప్పురాణదంపతుల కరుణాకటాక్షమే నాయీశాప విముక్తికిఁ గారణము.

అమ్మయ్యో! బ్రదికితిని.

అదిగో! నాజీవితేశ్వరి మద్గృహపంజరశారికతో నీ శుభవార్తం దెలుపుచుఁ దన పెంపుడుబిడ్డయైన మాయింటి ముందటి బాలమందారవృక్షము క్రీనీడను నిలిచి నా రాకకై యెదురుచూచుచున్నది.

ప్రేయసీ వేణి మోక్షణోత్సవము గావించుటకై వేవేగ పోయెదఁ గాక!

మొయిలు రాయబారము

(చేతులు జోడించి)

భక్తశివంకరా ! శంకరా ! నీయార్త రక్షా పరతంత్రత నెంతని కొనియాడుదును ?

మంగళము భక్తార్తి భంగ కారి కృపాత
రంగి తోజ్జ్వల శుభాపాంగున కసంగునకు
భద్రమ్ము దేవతా విద్రావ గర్విత
క్షుద్ర దానవ వధోన్నిద్రునకు రుద్రునకుఁ.
గళ్యాణ మురుత రామూల్యైక వృష వాహ
పల్యంకి కారోహ లోల్యునకుఁ గల్యునకు
శ్రేయమ్ము భవ్య కాత్యాయనీ వామాన
పాయాత్మ వామార్ధ కాయునకు గేయునకు

శూలికిఁ గపాలి కయశాలి కహి మాలికిని

బాలిత సురాలికిని బాల శశి మాళికిని

మంగళము

నిత్య జయ మంగళ మెసంగుత సతమ్మున్.

(నిష్క్రమించును)

సంపూర్ణము.